Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 165 పేజీలు - 08
గురువారం, సెప్టెంబర్ 7, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# హైదరాబాద్‌లో జోరుగా సరోగసి దందా



**- మళ్లీ బయటపడుతున్న అక్రమాలు - అద్దె గర్భాలను ఆశ్రయిస్తోన్న ధనికులు**

**- పేద మహిళలకు లక్షల్లో ఆశ చూపుతున్న అక్రమార్కులు**

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో అద్దె గర్భాల బిజినెస్ జోరుగా సాగుతోంది. పిల్లలు పుట్టే అవకాశం లేని వాళ్లు చివరి మార్గంగా ఆశ్రయించే సరోగసి పేరుతో దందా సాగిస్తున్నారు కొందరు అక్రమార్కులు. అయితే హైదరాబాద్‌లో ఎప్పటి నుంచో అద్దె గర్భాల వ్యాపారం జరుగుతుండగా మరోసారి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. లక్షల్లో ఆశ చూపి పేద మహిళలను అద్దె గర్భధారణకు ఒప్పిస్తూ గుట్టు చప్పుడుకాకుండా వ్యాపారం కొనసాగిస్తున్నట్టు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అయితే ఈ దందాకు కస్టమర్లు ఎవరన్నది తెలిస్తే షాక్ అవ్వాల్సిందే పిల్లలు పుట్టే అవకాశం లేని వాళ్లు సగం అయితే మిగతా సగం మాత్రం పిల్లలు పుట్టే అవకాశం ఉన్నా తమ అందం పాడవుతుందన్న కారణంతో సరోగసికి వెళుతుండటం గమనార్హం. అయితే ఇందులోనూ ఎన్నారైలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ ఏడాది మార్చిలో హైదరాబాద్ నుంచి 21 సరోగసీ దరఖాస్తులు దాఖలైతే ఇందులో ఐదు అక్రమమేనని అధికారులు తేల్చారు. దీంతో అయితే ఐదు దరఖాస్తుల వివరాలను బట్టి ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. ఆ ఐదుగురు మహిళలను ఈ అద్దె గర్భం దందా కోసమే తీసుకొచ్చినట్టు అధికారులు గుర్తించారు. దీంతో హైదరాబాద్‌లో మరోసారి సరోగసి వ్యాపారం వెలుగులోకి వచ్చింది. అద్దె గర్భం ధరించేందుకు తల్లులను ఆంధ్రప్రదేశ్, బీహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్‌తో పాటు నేపాల్ నుంచి పేద మహిళలను డబ్బు ఆశ చూపించి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. అయితే వీళ్లకు అద్దె గర్భాన్ని మోస్తున్నందుకు గానూ గట్టిగానే ముట్టజెప్పుతున్నట్టు సమాచారం. ఒక్కో అద్దె గర్భం కోసం 4 లక్షల నుంచి 5 లక్షల వరకు చెల్లిస్తున్నారని తెలుస్తోంది.అయితే సరోగసికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో అర్హత సర్టిఫికేట్లు ఇచ్చేందుకు సరోగసి తల్లులతో పాటు వాళ్ల ద్వారా పిల్లలను పొందనున్న జంటలను కూడా పర్సనల్‌గా ఇంటర్వ్యూలు చేస్తారు. ఆ ఇంటర్వ్యూలలో అంతా సజావుగా ఉందనిపిస్తేనే

6లో ▶

# పేరు మార్పు ఖాయమేనా.?




**- ఇండియా భారత్‌గా పేరు మార్పుకు మరింత బలం**

**- ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్ పేరుతో కొత్త ప్రకటన**

**- ఇప్పటికే ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో జీ20 ఆహ్వాన పత్రిక**

6లో ▶

# మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతం

**- తెలంగాణ సాగునీటి రంగంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతం**

**- కృష్ణా జలాలతో పాలమూరు పాదాలను అభిషేకించనున్న సందర్భం**

**- ఈ నెల 16న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల వెట్ రన్ ప్రారంభం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు తర్వాత తెలంగాణ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అందుకు ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. నార్లాపూర్ ఇన్‌టేక్ నుంచి ఈ నెల 16న మధ్యాహ్నం బటన్ నొక్కి బాహుబలి పంపును స్టార్ట్ చేసి కృష్ణా జలాలతో పాలమూరు పాదాలను అభిషేకించనున్నారు.

6లో ▶

# చంద్రబాబు సృష్టించిన బోగస్ కంపెనీలు ఇవే

**- ఐటీ నోటీసులతో గుట్టు రట్టు చేసిన విజయసాయిరెడ్డి**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు పంపించిన నోటీసులు రాజకీయంగా దుమారం రేపుతోంది. దీనిపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శల జడివానను ఎదుర్కొంటోన్నారాయన. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రులు చంద్రబాబుపై ఘాటు విమర్శలు సంధిస్తోన్నారు. తాత్కాలిక రాజధాని నిర్మాణ పనులను అప్పగించిన ప్రతి కాంట్రాక్ట్ సంస్థ నుంచి భారీగా ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు చంద్రబాబు. 118,98,13,207 కోట్ల రూపాయల లంచాన్ని

6లో ▶

# తన అరెస్టుపై చంద్రబాబు సంచలనం

**- నిప్పులా బతికిన తనపై తప్పుడు కేసులు పెడుతున్నారని చంద్రబాబు మండిపాటు**

**- తనపై కూడా దాడి చేస్తారని వ్యాఖ్య**

**- రామాయణ, మహాభారతాల్లో ధర్మం గెలిచినట్టు మనమే గెలుస్తామన్న బాబు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** నిప్పులా బతికిన తనపైనే తప్పుడు కేసులు పెడుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జగన్ అరాచక పాలన అంతం కోసం ఇంటికొకరు తనతో పాటు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని చెప్పారు. తనపై కూడా దాడి చేస్తారని అన్నారు. ఎన్ని చేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. మహాభారతం, రామాయణంలో ధర్మం గెలిచినట్టు చివరకు మనమే గెలుస్తామని అన్నారు. గతంలో ఎప్పుడూ రాని మెజార్టీ ఈ ఎన్నికల్లో వస్తుందని ధీమా వ్యక్తం



చేశారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో పల్లె ప్రగతి కోసం ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**తనపైనే దాడి చేసి.. తనపైనే హత్యాయత్నం కేసులు పెట్టారన్న చంద్రబాబు**

6లో ▶

# అభ్యర్థుల జాబితా ఇప్పుడే తేల్చలేం

## త్వరలోనే ప్రకటిస్తామన్న కాంగ్రెస్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో రాబోయే ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ మరోసారి చర్చించింది. ఏయే విషయాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేసి టికెట్లు ఇవ్వాలనే విషయాలపై చర్చించేందుకు స్క్రీనింగ్ కమిటీ తాజాగా సమావేశమైంది. అయితే అభ్యర్థుల ఎంపిక పెద్ద విషయమని స్క్రీనింగ్ కమిటీలో చర్చించాల్సిన అంశాలు ఉన్నాయని కాంగ్రెస్ రాష్ట్ర ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రే అన్నారు. మరోసారి సమావేశం అవుతామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ లోని తాజ్‌కృష్ణ హోటల్ లో ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కమిటీ సమావేశం ముగిసిన అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో కలిసి ఠాక్రే మాట్లాడారు.

6లో ▶

# ముందు మీ నాన్నను ఒప్పించుకోండి, తర్వాత మద్దతు కోరండి

## - కవితకు షర్మిల లేఖ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లేఖ రాశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ల అంశంపై తాను కల్వకుంట్ల కవిత నుంచి సెప్టెంబరు 5న లేఖ అందుకున్నానని తెలిపారు. రిజర్వేషన్ బిల్లు విషయంలో పార్లమెంటులో మద్దతు కోరుతూ ఆ లేఖ ఉందని తెలిపారు. దీనికి కౌంటర్ గా షర్మిల కవితకు లేఖ రాశారు. కవిత ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అసెంబ్లీలోనే మహిళలకు కేవలం 5 శాతం అవకాశాలు మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. సాక్షాత్తూ తన తండ్రి సీఎం అని అలాంటి చోటనే ఇంత తేడా ఎందుకు ఉందని ప్రశ్నించారు. 2014 ఎన్నికల సమయంలో కేవలం

6లో ▶

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మళ్లీ ఈడీ కదలికలు

**- హటాత్తుగా తెరమీదకు మళ్లీ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు**

**- రెండు రోజులుగా కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు విచారణ**

**- ఢిల్లీ లిక్కర్ స్కాం లో కదలికలలో రాజకీయకోణం ఉందా**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కొన్ని నెలలుగా నిశబ్దంగా ఉన్న ఢిల్లీ లిక్కర్ స్కాంలో చాలా రోజుల తర్వాత మళ్ళీ ఈడీ కదలికలు మొదలయ్యాయి. గతంలో కల్వకుంట్ల కవిత ఆడిటర్ గా పనిచేసిన బుచ్చిబాబును ఢిల్లీకి పిలిపించి వరసగా రెండు రోజుల నుండి

6లో ▶




# మోతెక్కిపోనున్న తెలంగాణ



**- పోటాపోటీగా విమోచన దినోత్సవానికి సన్నాహాలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలు దగ్గరకు వచ్చేస్తున్నది కదా అన్నీ పార్టీలు కలిసి తెలంగాణను మోతెక్కించేసేందుకు రెడీ అవుతున్నాయి. ఇంతకీ విషయం ఏమిటంటే ఈనెల 17వ తేదీ తెలంగాణా విమోచన దినోత్సవమని అందరికీ తెలిసిందే. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సమయంలో తెలంగాణా విమోచన దినోత్సవానికి బాగా ప్రాధాన్యత పెరిగిపోయింది. ఎన్నికలు మరో నాలుగు నెలల్లోకి వచ్చేసింది కాబట్టి అన్నీ పార్టీలు పోటీలు పడి తెలంగాణా విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరపాలని డిసైడ్ అయ్యాయి.కాంగ్రెస్ తరపున అగ్రనేతలను వీలుంటే సోనియాగాంధీని పిలిపించేందుకు పీసీసీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణా విమోచన దినోత్సవం సభలో సోనియాగాంధితో ప్రత్యేక తెలంగాణా ఇచ్చిన విషయాన్ని ప్రకటించేట్లుగా కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నది. తెలంగాణాను ఇచ్చింది కాంగ్రెస్ తెచ్చిందీ కాంగ్రెస్ మాత్రమే అన్నట్లుగా సోనియాతో ప్రకటన చేయించాలని అనుకుంటున్నారు. సోనియా ప్రకటనతో తెలంగాణాలో కాంగ్రెస్

6లో ▶

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**- జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, రాంనగర్ సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం**

**- భారీ వర్షం కారణంగా పలు కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం**

**- నగరంలో పలు రోడ్లు జలమయం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో జీహెచ్ఎంసీ మాన్ సూన్ టీమ్స్ అప్రమత్తమయ్యాయి. మంగళవారం ఉదయం కురిసిన అతిభారీ వర్షం కారణంగా పలు చోట్ల ఇండ్లు నీటమునిగాయి. నాళాలు పొంగిపొర్లాయి. జంటజలాశయాలు నిండుకుండల్లా మారాయి. తాజాగా మరోసారి భారీ వర్షసూచన

6లో ▶



ప్రజాప్రశ్న
హైదరాబాద్, గురువారం 7, సెప్టెంబర్ 2023

# సవాల్ స్వీకరిస్తున్నా.గురువారం 8 గంటలకు ఏడుపాయలకు రండి

## ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి

మెదక్ ప్రతినిధి ప్రశ్న( న్యూస్ ) రాజకీయంగా ఎదుర్కోలేక తనపైన నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని భారాస రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కృషి ఫలితంగా నియోజకవర్గ



తో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఏడుపాయల ఈవో అక్రమాలకు పాల్పడితే తనకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న అనవసరమైన ఆరోపణలు చేస్తూ ఉద్దేశ్య పూర్వకంగా తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు అక్రమాలకు పాల్పడితే సంబంధిత శాఖ అధికారులు విచారణ చేపట్టి, శాఖా పరంగా తగు చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. తనపై కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తాను ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని వన దుర్గామాత ఆలయం వద్ద తడి బట్టలతో ప్రమాణం చేసేందుకు సిద్ధమని, తనపై ఆరోపణలు చేసిన వారు (7.09.2023) గురువారం ఉదయం 8గంటలకు ఏడుపాయల కు రావాలని దేవేందర్ రెడ్డి సవాల్ విసిరారు.

# భారత్ జూడో యాత్ర సంఘీభావ ర్యాలీ విజయవంతం చేయాలి..!!

## టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు 136 రోజులు,



12 రాష్ట్రాల్లో, 4,081 కి. మీ లు నిర్వహించిన భారత్ జోడో పాదయాత్ర ప్రారంభమై ఏడాది పూర్తి అయిన సందర్భంగా రేపు తేదీ 7 సెప్టెంబర్, గురువారం రోజున ఉదయం 10 గం.లకు నర్సాపూర్ నియోజకవర్గం అన్ని మండల కేంద్రంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించలని, అనంతరం మధ్యహ్నం 01:00 గంటలకు నర్సాపూర్ నియోజకవర్గం కేంద్రంలో భారీసంఘీభావ ర్యాలీ నిర్వహించబడును. కావున రాష్ట్ర నాయకులు, నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, కిసాన్ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ , ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ర్యాలీ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండా కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా పాల్గొని జయప్రదం చేయగలరని టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయ గౌడ్ తెలిపారు .

# మా ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏ ఎమ్మెల్యే చెయలేదు

**: కౌన్సిలర్ వనచర్ల విమల**
**- 1కోటి 80 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా, చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) మా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో ఇప్పటి వరకు మరే ఎమ్మెల్యే చేయలేదని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, 13 వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల - కొండాస్వామి దంపతులు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 13 వార్డులో 70 లక్షలతో సైడ్ డ్రైన్ పనులు, 70 లక్షలతో సిసి రోడ్డు పనులు, మరో 20 లక్షలతో కమ్యూనిటీ హాల్ కు సంబందించిన పనులకు స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విమల మాట్లాడుతూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవ ఆశీర్వాదంతో 13 వార్డుకు 1.80 లక్షల నిధులు వచ్చాయని, అలాగే వార్డులో అంగన్వాడీ కేంద్రం కోసం శాశ్వత భవనం ఏర్పాటు చేయాలనీ కోరారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే వనమా మాత్రం అభివృద్ధితో సమాధానం చెబుతారని నాయకులు కొండా స్వామి అన్నారు. ఇలా నిరంతర అభివృద్ధి చేసే ధ్యాస ఉన్న ఎమ్మెల్యే ఎవరికి ఉండరని, మన ఎమ్మెల్యే ప్రజల మనసు తెలుసుకున్న నాయకుడని అన్నారు. ప్రజల గురించి, అధికారుల గురించి, నియోజకవర్గ అభివృద్ధి గురించి క్షుణ్ణంగా తెలిసిన నాయకుడు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అని కొనియాడారు. గతంలో వనమా హయాంలో జరిగిన అభివృద్ధి మళ్ళీ ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి తప్ప మధ్య కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా తమ ఎమ్మెల్యే విజయం సాధించడంపై దీమా వ్యక్తం చేశారు.

### ప్రజలే దేవుళ్ళు : ఎమ్మెల్యే వనమా

ఎమ్మెల్యే వనమా మాట్లాడుతు కొత్తగూడెం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో, కేసీఆర్ తో మాట్లాడి 115 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించుకుని వచ్చానన్నారు. ప్రజలే తన దేవుళ్ళని, భగవంతుడు తనకు పెద్ద కుటుంబాన్ని ఇచ్చాడని, కనుక కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలను అన్నివిధాలుగా ఆదుకుంటానని ఆయన అన్నారు. సింగరేణి నిర్వాసితులకు అండగా ఉంటానని ప్రజలు ఆ ధైర్యం పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్ర, జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, కౌన్సిలర్ పరమేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు యూసుఫ్, మాదా





శ్రీరాములు, మార్కెట్ యార్డ్ చైర్మన్ భూక్యా రాంబాబు, మునిల, వి సత్యనారాయణ, రామారావు, కిరణ్, అంగన్వాడీలు, ఆశ వర్కర్స్, మెప్మా సిబ్బంది స్థానిక ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురుమూరు గ్రామపంచాయతీలో వైద్య శిబిరాలు

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

వాజేడు (ప్రశ్న న్యూస్ ) మురుమూరు గ్రామ పంచాయితీ పరిధిలోని వాజేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో కోపుసూరు గణపురం మొట్లగుడం గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు డోర్ టు డోర్ తిరిగి విష జ్వరాలతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి రక్త పరీక్షల కొరకు స్థానిక ఆరోగ్య వైద్యశాలకు తరలించారు ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట తప్పనిసరిగా దోమతెరలు వాడాలని గర్భవతులు మరియు బాలింతలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి అన్నారు అలాగే రక్తపుతా సేకరణ మరియూ ఆర్డిటి పరీక్షలు నిర్వహించి



ఉచిత మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మధుకర్ హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి హెల్త్ అసిస్టెంట్స్ శేఖర్ శ్రీనివాసు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ దేవి మరియూ



గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## బూడిద గణేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు

మంథని( ప్రశ్న న్యూస్ ) మున్సిపాలిటీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు మంథని మునిసిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి



అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్.సతీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ. మున్సిపాలిటీ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెలలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఈరోజు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు.మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లైన కార్మికులందరిని పర్మినెంట్ చేయడం కనీస వేతనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగా వేతనం 21 వేలు ఇవ్వాలని అలాగే మరణించిన కార్మికులకు 25 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని 4 లేబర్ కోడులను రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు గాడిపెల్లి మల్లేష్, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్ల రాజయ్య, భాగ్య, స్వరూప, కవితలు పాల్గొన్నారు

# మంథనిలో ముదిరాజుల నిరసన ర్యాలీ

**బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు**
**టిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర నాయకుల రాజీనామా**

మంథని, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల జనాభా గల ముదిరాజులకు గత నెల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో చోటు తగ్గకపోవడం తమ సామాజిక వర్గాన్ని కలసివేసిందని ముదిరాజ్ మహాసభ మంథని నియోజకవర్గ ఇన్చార్జి అట్టెం రమేష్ అన్నారు. బుధవారం మంత్రపురి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడారు. గత 22 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సమితి విధానాలకు కట్టుబడి తెలంగాణ సాధనలో భాగస్వాములమైన తమను కేసీఆర్ గుర్తించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాజ్యాధికారంలో తమను భాగస్వాములను చేయలేదని అన్నారు. స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్యేల వరకు తమకు చోటు దక్కలేదని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో 35వేల జనాభా గల ముదిరాజులకు స్థానిక సంస్థల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్, పిఏసిఎస్, చైర్మన్ దేవాలయ చైర్మన్ లాంటి పదవులు ఇవ్వలేదని అన్నారు. మంత్రి నియోజక వర్గంలో గల 35వేల మంది ముదిరాజులకు తోడు మరో రెండు మూడు సామాజిక వర్గాలను కలుపుకుంటే తాము ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని అన్నారు. గెలుపు ఓటములను ప్రభావితం చేసే సంఖ్యలో ఉన్న ముదిరాజులను గుర్తించకపోవడం ఆవేదన కలిగిస్తున్నదని వాపోయారు. తెలంగాణ ఎమ్మెల్యేల జాబితా ప్రకటించినప్పటి నుంచి ఇప్పటివరకు ఇకనైనా తమకు ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో చోటు దాక్కుతుందని ఆశించామని కానీ పార్టీ నుంచి, అది నాయకత్వం నుంచి తమకు న్యాయం చేస్తారనే ఎలాంటి సూచనలు రాలేదని అన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజులు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామాలు చేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ఇంతకాలం తమ ఓట్లను వాడుకున్న బి ఆర్ ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. నిరసన ర్యాలీలో మంథని నియోజక వర్గంలోని 10 మండలాల ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు. పార్టీలో తమకు గల వివిధ పదవులకు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామనే నిర్ణయానికి ముదిరాజ్ కులస్తులు వచ్చారు.

### టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకునీ రాజీనామా

ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు రమేష్ మాట్లాడుతూ తాను తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగంలో రాష్ట్ర నాయకులుగా పనిచేస్తున్నానని గత నెల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యం దక్కకపోవడంతో కలత చెందిన తాను తన పదవికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని బిఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు, అలాగే మంథని నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు అందజేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో తాము పోలీసు లాఠీ దెబ్బలు తిని కేసుల పాలయ్యామని అన్నారు. అయినా తమ సామాజిక వర్గానికి గుర్తింపు లేకపోవడంతో విసుగుచేంది రాజీనామా చేస్తున్నానని అన్నారు. విలేకరుల సమావేశం నియోజకవర్గానికి చెందిన సుమారు 300 మంది ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 11 నుండి సమ్మెకు సిద్ధమవుతున్న అంగన్వాడీ ఉద్యోగులు

మంథని( ప్రశ్న న్యూస్ ) అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని గ్రాట్యూటీ పెన్షన్స్ సౌకర్యం



కల్పించాలని ,ఆరోగ్యలక్ష్మి ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని తదితర 20 డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్తున్నారని అందులో భాగంగా పెద్దపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ కి సమ్మె నోటీసు ఈరోజు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని అనేక రూపాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించడంలో విఫలమైందని ఆగస్టు 18 న జరిగిన చర్చల్లో రాష్ట్ర మంత్రి గారు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన రానందున సమ్మెకు పోవాల్సి వస్తుందని అన్నారు. 15 రోజుల ముందే ప్రభుత్వానికి చట్టబద్ధంగా సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. పేద మహిళలకు ఉపయోగపడుతున్న ఆరోగ్య లక్ష్మి బిల్లులు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచలేదని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచకపోవడం వల్ల అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ భారం అంగన్వాడి టీచర్ల మీద పడుతుందన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బి వనజారాణి జై సుగుణ బి కనకలక్ష్మి సులోచన సునీత శోభ రాణి రాజ్యలక్ష్మి రాజేశ్వరి సృజన మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు దామాషా ప్రకారం 50 శాతం సీట్లు కేటాయించాలి

**-బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ కి వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు వారి దామాషా పద్ధతి ప్రకారం



50శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని బీసీ ఐక్యవేదిక చైర్మన్ రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ లీడర్ రాజేందర్ ను కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీల నాయకులను అనుగ్రక్కుతున్నారని బీసీలకు రాజ్యాధికారం రావాలని అందుకు అనుగుణంగా బీసీలకు దామాషా పద్ధతిలో వారికి తగిన ప్రాధాన్యత కేటాయించాలని ఈటల రాజేందర్ కు విన్నవించారు. దానికి సానుకూలంగా స్పందించిన ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. బీసీలకు న్యాయం చేసే దిశగా ఎప్పుడు బిజెపి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,యాదవ సంఘం కార్యదర్శి అందేల కుమార్ యాదవ్, బిజెపి పార్టీ జిల్లా స్పోక్స్ పర్సన్ బండారి రమేష్, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మల్లేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ మంజుల కాశీనాథ్..!!

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాలలోని వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత




మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి కావలసిన మందులను అందుబాటులో ఉంచుకోగలరని అన్నారు నిరంతరం ఒకే రకమైన పంటలు పండించకుండా పంట మార్పిడి పద్ధతులను ఉపయోగించి పండ్ల తోటలు కూరగాయల సాగు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేటట్లు ప్రజా ప్రతినిధులు,అధికారులు గ్రామాల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ పర్యటనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీకి 15 లక్షల చొప్పున నిధులను మంజూరు చేశారు. సర్పంచుల పదవీకాలం దగ్గర పడుతున్న తరుణంలో గ్రామాలలో అత్యవసరంగా అవసరమున్న పనులను ఎంపిక చేసి ఈ నిధులను ఖర్చుయ్యే విధంగా చూడాలని అంతేకాక గుర్తించిన పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని సర్పంచులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, సర్పంచులు బండి సుజాత రమేష్, సంతోష్ ఏలేశం, గోదావరి, నెల్లి కిష్టయ్య ఎంపిటిసిలు భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, ఎల్లయ్య, కవిత సహకార సంఘం చైర్మన్ లు మన్నె రాములు, ప్రభాకర్ కో ఆప్షన్ సభ్యులు మొగులాన్ సాబ్ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ డిఈకిషన్ వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి, ఏఈ మమ్మద్ అలీ, ఇర్ఫాన్, ఏపీవో మహిపాల్ రెడ్డి ఐకెపి ఏపీఎం సుశీలవ్వ వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఏ దేశమేగిన భారతీయులమే

అవును. మీరు చదువుతున్నది నిజం. ఇకపై మనం ఇండియన్స్ కాదు. భారతీయులం. ఇండియా పేరును భారత్‌గా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును కూడా ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్రపంచంలో కేవలం మన దేశానికి మాత్రమే రెండు పేర్లు ఉన్నాయి. కొన్ని దేశాలకు పాత పేర్లున్నా, అవి కొత్త పేర్లతోనే ఛలామణి అవుతున్నాయి. కానీ మనదేశాన్ని మాత్రమే ఇండియా, భారత్ అని పిలుస్తారు. విదేశాల్లో 'ఇండియా' గానే ఈ దేశం ప్రాచుర్యం పొందింది.ఇండియాను భారత్‌గా మార్చాలని సంఘ్ పరివార్ మొదట్నుంచీ కోరుతూనే ఉంది. ఇప్పుడు అది కార్యరూపం దాల్చే సమయం ఆసన్నమైంది. భారత ప్రభుత్వం మన దేశానికి ఒకే పేరును ఖాయపరుస్తూ దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లే. రాష్ట్రపతి కార్యాలయం నుంచి విడుదలైన ఓ ప్రకటన ఈ విషయాన్ని ఖాయపరుస్తోంది. జి'20 దేశాల ప్రతినిధుల గౌరవార్ధం ఈనెల తొమ్మిదో తేదీ రాత్రి రాష్ట్రపతి భవన్ ఓ విందు ఇస్తోంది. ఆ ఆహ్వాన పత్రికపై 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించి ఉంది. విదేశీయుల వద్ద ప్రస్తావించినప్పుడు మన దేశాన్ని 'ఇండియా' అనే సంబోధిస్తారు. కానీ అధికారిక కార్యక్రమంలో 'భారత్' అని ప్రస్తావించడం తప్పుగానో, అన్యాపదేశంగానో జరిగిన మార్పు కాదు. ప్రభుత్వ పెద్దల అనుమతితో జరిగిందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.ఈ మార్పుపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ వేదికగా విమర్శలు గుప్పించారు. 'రాజ్యాంగంలోని ఒకటో ఆర్టికల్ ప్రకారం భారత్ (ఒకప్పటి ఇండియా)రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుంది' అని చదువుకోవాలి' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దేశం పేరు ఇండియా నుంచి భారత్‌కు మార్చాలనే వివాదం ఇప్పటిది కాదు. ఇప్పుడు అంటే సోషల్ మీడియా వాడకం పెరగడంతో 'భారత్' వివాదం ట్రెండింగ్‌లో ఉంది. అయితే దీనికంటే ముందు రెండు సార్లు దేశం పేరు ఇండియాను భారత్ అని పిలవాలని పిటిషన్లు నమోదయ్యాయి. అయితే వాటిని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇండియాను భారత్ అని పిలవాలంటూ 2020లో కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మూడు సంవత్సరాల క్రితం కొట్టివేసింది. 2016లో కూడా ఇదే విధమైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తాజాగా రాష్ట్రపతి భవన్ మొదటగా, ఉ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే ప్రపంచ నేతలను విందుకు ఆహ్వానిస్తూ పంపిన ఆహ్వానంలో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ఉండడంతో వివాదం మొదలైంది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిత్రను వక్రీకరించి దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఈ పరిణామం ప్రతిపక్ష కూటమి ఇండియా, అధికార బీజేపీ మధ్య వివాదానికి దారితీసింది. బీజేపీ నేతలు సైతం ఎదురుదాడికి దిగారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ప్రతిపక్షాలకు గట్టిగానే సమాధానం ఇచ్చారు. మన దేశం పేరు భారత్ అని, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. భారత్‌ను భారత్‌గా కాకుండా ఏమని పిలుస్తామని ప్రశ్నించారు.అయితే, 'ఇండియా' పేరును 'భారత్'గా మార్చాలనే డిమాండ్ కొత్తది కాదు. గతంలో రెండు సందర్భాలలో సుప్రీంకోర్టులో పిటిషన్లు వచ్చాయి. 2020లో ఢిల్లీకి చెందిన ఓ వ్యాపారవేత్త రాజ్యాంగంలోని ఆర్టికల్ 1కి సవరణ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టికల్ 1(1) ప్రకారం, 'భారతదేశం, అంటే భారత్, రాష్ట్రాల యూనియన్‌గా ఉండాలి.' అధికారిక ప్రయోజనాల కోసం దేశాన్ని ఎలా పిలవాలనే దానిపై రాజ్యాంగంలో ఉన్న ఏకైక నిబంధన ఇది.పిటిషనర్ తన పిటిషన్‌లో 'ఇండియా' అనే పేరు గ్రీకు మూలానికి చెందినదని 'ఇండికా' అనే పదం నుండి వచ్చిందని చెప్పాడు. 'ఇండియా' అనే ఆంగ్ల పేరు దేశం సంస్కృతి, సంప్రదాయానికి ప్రాతినిధ్యం వహించదని పేర్కొన్నారు. ఇండియాను భారత్‌తో భర్తీ చేయడం ద్వారా మన పూర్వీకులు కష్టపడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సమర్ధించవచ్చని పిటిషన్‌లో పేర్కొన్నారు.అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శరద్ బాబ్డే పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. భారత్, ఇండియా అనేవి రెండూ రాజ్యాంగంలో ఇవ్వబడిన పేర్లేనని, ఇండియా ఇప్పటికే రాజ్యాంగంలో 'భారత్' అని పిలుస్తున్నారని అన్నారు. 2016లో ఇదే విధమైన పిటిషన్‌ను రాగా అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఠాకూర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా తిరస్కరించింది. సిజేఐ స్పందిస్తూ ప్రతి భారతీయుడికి దేశాన్ని 'భారత్' లేదా ఇండియా అని పిలవడాన్ని ఎంచుకునే హక్కు ఉందని చెప్పారు. ఒక పౌరుడు దేశాన్ని ఏమని పిలవాలో సుప్రీంకోర్టు నిర్ణయించలేదన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 మన దేశాన్ని ఏమని పిలువాలనేది నిర్దేశించే కీలకమైన నిబంధన. ముసాయిదా ఆర్టికల్ 1 సెప్టెంబర్ 18, 1949న రాజ్యాంగ సభ ద్వారా ఆమోదించబడింది.

చర్చల సమయంలో భారత్, హిందుస్థాన్, హింద్, భరతభూమి, భరతవర్ష్ అంటూ అనేక సూచనలు వచ్చాయి. కొంతమంది డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు భారత్‌కు ప్రాధాన్యత ఇవ్వగా మరికొందరు ఇండియాగా పిలవాలని సూచించారు. చివరకు రాజ్యాంగ సభ ఈ ప్రకటనకు ఆమోదం తెలిపింది. 'ఇండియా అంటే భారత్ అని, రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుంది' అని ఆమోద ముద్ర వేసింది.'ఇప్పుడు రాష్ట్రాల యూనియన్ అనే మాట కూడా ప్రమాదంలో పడింది' అని ఆరోపించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ కూడా భాజపాపై నిప్పులు చెరిగారు. 'ఇండియాను మారుస్తానని తొమ్మిదేళ్ల కిందట భాజపా అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఇండియా పేరును మాత్రం మారుస్తోంది' అంటూ విమర్శించారు. 'ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌గా ఏర్పడటంతో కేంద్ర అధికార కూటమిలో ఆందోళన మొదలైంది.

అందుకే 'ఇండియా' అనే పేరును భారత్‌గా మార్చాలనుకుంటోంది. రాబోయే ఎన్నికల్లో మాత్రం ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి భాజపాను తరిమి తరిమి కొడుతుంది' అంటూ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు.మెజార్టీ జనాల్లో మళ్లీ 'దేశభక్తి'ని నింపే విధంగా, ఆ భక్తి తమకు ఓట్లుగా మారేలా భాజపా చాలా వేగంగా పావులు కదుపుతోంది. మరి అతుకుల బొంత అయిన ప్రతిపక్షాల కూటమి... మోదీ టీం వర్క్‌ను ఎలా ఎదుర్కొంటుందో చూడాలి. ఏదేమైనా ఇకపై మనం ఇండియన్స్ కాకపోవచ్చు. ఏ దేశమేగినా ఇక భారతీయులమే అవుతాం.

# శ్రీకృష్ణుని అవతారం మానవాళికి మార్గ నిర్దేశం

## దుష్టశిక్షణ - శిష్ట రక్షణ గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు

**చేతవెన్న ముద్ద చెంగల్వపూదండ**
**బంగారు మొలతాడు పట్టుదట్టి !**
**సందె తావీదులు సరిమువ్వ గజ్జెలు**
**చిన్ని కృష్ణ నిన్ను చేరికొలుతు !!**

శ్రీకృష్ణజన్మాష్టమి హైదవులకు ఒక పెద్ద పండగ. ఈ రోజు పగలంతా ఉపవాసం ఉన్న భక్తులు సాయంత్రం శ్రీకృష్ణునికి పూజాధికాలను నిర్వహిస్తారు. శ్రీకృష్ణునికి ఎంతో ఇష్టమైన పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, మీగడ నైవేద్యం పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణుని విగ్రహాన్ని పడుకోబెట్టి ఊపుతు పాటలు, కీర్తనలు పాడతారు. అనంతరం ఉట్టి కొట్టే వేడుకలో యువత భక్తి పారవశ్యంతో ఉత్సాహంగా పాల్గొంటారు. అయితే అంతర్యామి అయిన శ్రీకృష్ణుని అవతారం లోని ముఖ్య ఘట్టాలు మానవాళికి మార్గ నిర్దేషకాలు. వీటిని పాటించడంతో మనం జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండేలా చేస్తాయని భక్తుల విశ్వాసం.

### కృష్ణ జన్మాష్టమి

ప్రతి సంవత్సరం శ్రావణ మాసం, కృష్ణ పక్షం అష్టమి (ఎనిమిదో రోజు) శ్రీకృష్ణుని జయంతిని జరుపుకుంటాం. ప్రతి సంవత్సరం శ్రావణ శుద్ద అష్టమి రోజు శ్రీకృష్ణుడిని నిష్టగా అత్యంత భక్తిశ్రద్దలతో పూజించడంతో మన జీవితాలలో ఎదురయ్యే కష్టాలు తొలగిపోయి సఖ సంతోషాలు వెల్లి విరుస్తాయని ప్రగాఢ విశ్వాసం. కంసుడి దురాగతాలకు అంతం పలకడానికి జన్మాష్టమి రోజున శ్రీవిష్ణు భగవానుడు కృష్ణుడి రూపంలో ఎనిమిదో అవతారం ఎత్తాడని భక్తుల నమ్మకం. శ్రీ కృష్ణుడు తన జీవితంలోని అన్ని సంబంధాలను నిజాయితీగా నిర్వర్తించాడు. శ్రీకృష్ణుడి జీవితంలోని విశేషాలను ప్రతి ఒక్కరు తప్పక తెలుసుకోని వాటి మార్గనిర్దేశంతో మన జీవితాలను సుఖ సంతోషంగా ఆనందయం చేసుకోవచ్చు.

### పోరాటమే జీవితం

మొదటి నుంచి శ్రీకృష్ణుడి జీవితం పోరాటాలతోనే నిండిపోయింది. మేనమామ అయిన కంసుడు శ్రీకృష్ణుడిని చంపడానికి ఎన్నో కుట్రలు పన్నుతారు. కానీ కృష్ణుడు ఎన్ని అడ్డంకులు ఎదురైనను ఎంతో సహనంతో ఎదుర్కొన్నారు. అలాగే ప్రతి వ్యక్తి ధైర్యాన్ని కోల్పోకుండా జీవితంలో కష్టాలను ఎదుర్కొంటునే, చేసే పనుల గురించి చింతించకుండా తన కర్తవ్యాన్ని కొనసాగించాలి. చివరికి గెలుపు వశమవుతుందనేదే శ్రీకృష్ణుని అవతార ముఖ్యోపదేశం.





### నిజమైన స్నేహం

కృష్ణుడు, సుధామ స్నేహం మానవాళికి అచరణయోగం. శ్రీకృష్ణ భగవానుడు స్నేహానికి అవధులు పెట్టేవాడు కాదు. ఉన్నత, దిగువ, ధనిక, పేద, చిన్న, పెద్ద పరిమితులకు చిన్ని కృష్ణయ్య దూరంగా ఉంటాడు. వీరి స్నేహాన్ని చూసి ప్రతి వ్యక్తి స్నేహ భంధానికి విలువ ఇవ్వడం నేర్చుకోవాలి.

### నిజమ్కెన ప్రేమ

బృందావనంలో రాధతో పాటు శ్రీకృష్ణుడిని అమితంగా ప్రేమించే గోపికలు చాలా మందే ఉన్నను కృష్ణుడు మాత్రం ఆ గోపికలందరినీ ఎంతో గౌరవించేవాడు. కాని అతని జీవితంలో రాధపై ఉన్న ప్రేమ అత్యంత ముఖ్యమైన భాగం. శ్రీకృష్ణుని ప్రేమ, స్నేహితురాళ్ల పట్ల ఉన్న గౌరవవాన్ని నేటి ప్రేమికులు ఆధర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### తల్లిదండ్రుల పై భక్తి

శ్రీకృష్ణుడు దేవకి, వసుదేవుని కుమారుడు. కాని ఈయనను పెంచింది మాత్రం యశోద, నందుడు. అయినప్పటికీ శ్రీకృష్ణుడు తన జీవితంలో తన తల్లి దేవకి, యశోద ఇద్దరికీ సమాన స్థానం ఇచ్చాడు. వారిద్దరి పట్ల తన కర్తవ్యాన్ని ఎంతో చక్కగా నిర్వర్తించాడు. తల్లిదండ్రుల స్థానం మన జీవితంలో అత్యున్నతంగా ఉండాలని కృష్ణుడు ఈ ప్రకృతి ద్వారా ప్రపంచానికి బోధించాడు.

### ఉట్టి కొట్టే సంప్రదాయం

శ్రీకృష్ణుడు చిన్నతనంలో ఎన్నో చిలిపి చేష్టలు చేసేవాడు. అందరి ఇళ్లలో పాలు, పెరుగు, వెన్న దొంగతనం చేసేవాడు. అతని ఆగడాల నుంచి తప్పించుకునేందుకు ఇళ్లలో వారు వాటిని కుండలో దాచిపెట్టి ఉట్టిలో పెట్టేవారు. కృష్ణుడు తన స్నేహితులతో వారి ఇళ్లకు వెళ్లి వారిని ఒకరిపై ఒకరిని ఎక్కమని వారి సాయంతో వాటిని దొంగతనం చేసేవాడు. కృష్ణుని చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటు జన్మదినం రోజు ఉట్టికొట్టే జరుపుకుంటారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. శ్రీకృష్ణుడి జన్మవృత్తంతం ఇప్పటి కాలనికి మార్గనిర్దేశంగా ఉండడం, శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతుంది. అందుకే భక్తులు శ్రీకృష్ణున్ని తమ ఇష్ట దైవంగా భావించి భక్తిశ్రద్దలతో కొలుస్తారు. వివిద రూపాలలో, సంప్రదాయాలలో భక్తిప్రపత్తులతో శ్రీకృష్ణున్ని కొలస్తున్న ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రధాయాలు మన భారత సంస్కృతికి విలక్షణమైన గుర్తింపును తెచ్చాయి.



రవికుమార్.సంతోజు, భడంగ్ పేట్

# సౌరాష్ట్రే సోమనాథంచ..

పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో ఉంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక
దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొందింది.

**చంద్రునికి శాపవిముక్తి కలిగించిన శివుడు :** దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రునికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా ఉన్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదుచేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాపమిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

**ఆదిలో స్వర్ణాలయం :** చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడ్కె బంగారంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణాసురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా,
ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వరుడు ఇలా పేర్కొంటాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదేశాల్లో మాత్రం మరింత ప్రభావవంతంగా ఉంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువ్కె ఉన్నాడు. అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది.



**ఉక్కుమనిషి సంకల్పంతో పునర్‌నిర్మాణం :** సోమనాథక్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండయాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడ్కెన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయంలోనే ఆలయంనుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. దిల్లీ పాలకుడ్కెన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హొంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం. యుగయుగాలుగా భక్తుల కోసం కొలువ్కెవున్న సోమనాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.



**సౌరాష్ట్రే సోమనాథంచ...** ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రంఆలయ సమీపం లోని ఇతర మందిరాలుక్రీ.శ. 1782లో మహాభక్తురాలైన అహల్యాబాయ్ హెూల్కర్ మరో ఆలయాన్ని సమీపంలో నిర్మించింది. క్షేత్రంలో నిరాటంకంగా పూజలు చేసుందుకు ఆలయాన్ని నిర్మించారు. శ్రీకపర్థి వినాయక మందిరం, హనుమాన్ మందిరాలను వీక్షించవచ్చు. అరేబియా సముద్రం సమీపంలోనే వుండటంతో సూర్యాస్తమయాన్ని వీక్షించేందుకు వల్లబ్‌ఘాట్ అనే ప్రదేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ ఘాట్ నుంచి సూర్యాస్తమయం చూడటం భక్తులకు చిరస్మరణీయ అనుభూతిని కలిగిస్తుంది.

**ఎలా చేరుకోవాలి :** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌కు ఆలయం 412 కి.మీ. దూరంలో వుంది.డయ్యు విమానాశ్రయంనుంచి 90 కి.మీ.దూరం. అక్కడ నుంచి ప్రైవేటు వాహనాల ద్వారా సోమనాథ్ చేరుకోవచ్చు. సమీప రైల్వేస్టేషన్ వెరవెల్ 5 కి.మీ.దూరంలో వుంది.

# బాంబులకే భయపడని
# నేను వైసీపీకి భయపడతానా?

- కల్యాణదుర్గంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ అధినేత
- జగన్ రివర్స్ మనిషి.. రివర్స్ టెండర్లతో ఇరిగేషన్‌ను నాశనం చేశాడని ఆరోపణ
- అనంతపురం టీడీపీ కంచుకోట అన్న చంద్రబాబు
- మద్య నిషేధం చేయకుంటే ఓట్లు అడగనని ఇప్పుడు బాటిల్ ధరను రూ.60 నుండి రూ.200కు పెంచాడని ఆగ్రహం



**కళ్యాణదుర్గం (ప్రశ్న న్యూస్)** రాష్ట్రం కోసం తాను దేనినీ లెక్క చేయనని, అలుపెరగని పోరాటం చేస్తానని, బాంబులకే బయపడని తాను వైసీపీ వాళ్లకు భయపడతానా అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన కళ్యాణదుర్గంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఏం చేశాడో జగన్ చెప్పాలని నిలదీశారు. ఏమీ చేయనప్పుడు ఆయనకు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలన్నారు. కళ్యాణదుర్గంలో 114 చెరువులకు నీరు ఇచ్చే భైరవానితిప్ప ప్రాజెక్టును నాశనం చేసిన జగన్‌కు ఎందుకు ఓట్లు వేయాలన్నారు. టీడీపీ హయాంలో ఇరిగేషన్‌లో 12 వేల కోట్లు రాయలసీమకు ఖర్చు చేశామని, కానీ జగన్ కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. జగన్ ఒక రివర్స్ మనిషి రివర్స్ టెండర్లతో ఇరిగేషన్ ను నాశనం చేశాడని దుయ్యబట్టారు. జగన్ రాష్ట్రంలో 192 ప్రాజెక్టులు రద్దు చేశాడని, సీమలో 102 ప్రాజెక్టులు, అనంతపురంలో 32 ప్రాజెక్టులు రద్దు చేసిన రాయలసీమ ద్రోహి ఈ జగన్ అని ఆరోపించారు. అనంతపురం జిల్లాకు న్యాయం చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన హంద్రీనీవాను ప్రారంభించారని, దాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంది తానే అన్నారు. గొల్లపల్లి ప్రాజెక్టును సవాల్‌గా తీసుకున్నానని, అలాగే కియా మోటార్స్ తీసుకు వచ్చామన్నారు. దీంతో 20 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. కియా పరిశ్రమను చూస్తే అనంతపురంలో ఉన్నామా? అమెరికాలో ఉన్నామా? అనే భావన కలుగుతోందన్నారు. 2019లో టీడీప అధికారంలోకి వచ్చి ఉంటే ఇప్పటికే ప్రతి ఎకరాకు నీరు వచ్చేదన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలని 35 శాతం పనులు పూర్తి చేస్తే వైసీపీ నాశనం చేసిందన్నారు. ఈసారి వర్షాభావం కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం అయినా చేసిందా? అని ప్రశ్నించారు. అనంతపురం తెలుగుదేశం పార్టీ కంచుకోట అని, ఈ పార్టీ బీసీల పార్టీ అన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ బీసీకి అయినా న్యాయం జరిగిందా? అని ప్రశ్నించారు. జగన్ వచ్చాడు ముద్దులు పెట్టాడు... నేడు పిడిగుద్దులు గుద్దుతున్నాడని ఎద్దేవా చేశారు. జగన్‌కు ఇచ్చిన ఒక్క చాన్స్ ఇక ఆఖరి చాన్స్ కావాలని పిలుపునిచ్చారు. ఈ అయిదేళ్ల కాలంలో ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? తమ ఆదాయం పెరిగిందని ఒక్కరైనా చెప్పగలరా? అన్నారు. ఈ ప్రభుత్వం బాగా చేసిందని ఎవరైనా చెబితే ఇక తను మాట్లాడను కూడా మాట్లాడనన్నారు. తాజాగా ఓ దద్దమ్మ మంత్రి మాట్లాడుతూ గురువు కంటే గూగుల్ గొప్ప అంటున్నాడని, ఈ దద్దమ్మకు ఏం తెలుసు? చదువు చెప్పేది చెప్పేది గురువు అని విమర్శలు గుప్పించారు. తెలుగుదేశంలో ఉన్న బిసి నేతలపై అక్రమ కేసులు పెట్టారని, 26 వేల మంది బిసిలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో ఉన్న 34 శాతం రిజర్వేషన్ల2ను 24 శాతానికి తగ్గించాడన్నారు. నాడు ఆదరణ ద్వారా ఆధునిక పనిముట్లు ఇచ్చానని, వాటిని కూడా ఈ సైకో పంపిణీ చేయలదన్నారు. నాడు టీటీడీ బోర్డు చైర్మన్ పదవి, యూనివర్సిటీ వీసీలుగా బీసీలను నియమించిన పార్టీ టీడీపీ అన్నారు. అదే సమయంలో దళితులను మోసం చేసిన పార్టీ వైసీపీ అన్నారు. దళిత పథకాలను తీసేసిన దుర్మార్గపు పార్టీ వైసీపీ అన్నారు. తూర్పు గోదావరిలో ఒక ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ ను చంపి ఇంటికి డోర్ డెలివరీ చేశారన్నారు. యువతకు ఉద్యోగం వచ్చిందా? అని ప్రశ్నించారు. నాడు 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి, 5.20 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కానీ జగన్ కనీసం ఒక్క డీఎస్సీ పెట్టలేదని, ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదన్నారు. నేడు మీ ఊళ్లో ఇసుక మీకు దొరకడం లేదని, కానీ పక్క రాష్ట్రలకు తరలించి అమ్ముకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక దొంగలు వైసీపీ నేతలే అన్నారు. ఇసుకలో రూ.40 వేల కోట్లు దోచుకున్న ఇసుకాసురుడు ఈ సైకో జగన్ అని దుయ్యబట్టారు. మద్యపాన నిషేదం చేస్తానన్న జగన్ ఇప్పుడు ఏం చేశాడని ప్రశ్నించారు. మద్య నిషేధం చేయకుంటే ఓట్లు అడగనన్న వ్యక్తి క్వార్టర్ బాటిల్ ధరను రూ.60 నుండి రూ.200కు పెంచాడన్నారు. ఏపీలో ఉండే బ్రాండ్లు మరెక్కడా ఉండవని, ఇవన్నీ వైసీపీ సొంత బ్రాండ్లు అన్నారు. బ్రాందీ షాపుల బిల్లు ఎందుకివ్వడం లేదని అడగాలన్నారు. తోపుడు బండిలో కూడా ఫోన్ పే చేయవచ్చునని, కానీ మద్యం షాపులో ఎందుకు తీసుకోరో చెప్పాలన్నారు. మీ రక్తం తాగే జలగ ఈ సైకో జగన్ అన్నారు. దేశంలోనే పెట్రోల్ డీజిల్ దేశంలో ఎక్కువ రేట్లు ఉన్న రాష్ట్రం మనదే అన్నారు. నిత్యావసర వస్తువులు రెండు వందలు, నూనె ధరలు పెరిగాయని, కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచారన్నారు. కరెంట్ ఛార్జీలను ఎనిమిదిసార్లు పెంచారని, టీడీపీ హయంలో ఒక్కసారి కూడా పెంచలేదన్నారు. ఈ జగన్ అవినీతి వల్ల అసమర్థత వల్ల రూ.200 బిల్లు రూ.1000 అయ్యిందని, రూ.2 వేల బిల్లు రూ. 5 వేలు అయిందన్నారు. ప్రతి ఇంటిపై ఏడాదికి 8 వేల నుంచి 50 వేల భారం పడుతోందన్నారు. ఈ సైకో జగన్ పోతేనే కరెంట్ చార్జీలు తగ్గుతాయన్నారు. కరెంట్ విషయంలో సంస్కరణలు తెచ్చింది తానే అని, మళ్లీ సోలార్, విండ్ ఎనర్జీ తెచ్చి కరెంట్ చార్జీలు తగ్గించే బాధ్యత కూడా తనదే అన్నారు. జగన్ కు భయం పట్టుకుంది అందుకే యువగళంపై పడ్డాడన్నారు. పుంగనూరులో తనపై హత్యాయత్నం చేసినప్పటికీ, తిరిగి తనపైనే కసులు పెట్టాలన్నారు. దీనికి తాను భయపడాలా? అని నిలదీశారు. నాపై కేసులు పెట్టి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కానీ మీరెంటి కేసులు పెట్టేది.. తాను నిప్పులా ఉన్నానన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 26 కేసులు పెట్టారన్నారు., అవినీతి పార్టీ వైసీపీ, నీతివంతమైన పార్టీ తెలుగు దేశం పార్టీ అన్నారు. 'చంద్రబాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ' కింద సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినట్లు చెప్పారు. కళ్యాణ దుర్గంలో ఉన్న మంత్రి 160 ఎకరాలు కొట్టేశారని, ఎకరా లక్షకే కొట్టేశాన్నారు. తాను లక్ష ఇస్తానని, ఆ ధరకు 160 ఎకరాలు ఇస్తారా చెప్పాలన్నారు. మీరు రూ.1 లక్షకే ఇస్తే వాటిని పేదలకు కొని ఇస్తానన్నారు. ఇక్కడ ఉన్న సుబేదార్ చెరువును కబ్జా చేస్తే మీ ఇంచార్జ్ కోర్టుకు పోయి స్టే తీసుకు వచ్చాడన్నారు. నదుల్లో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎవరైనా లే అవుట్ వేస్తే ఎకరాకు 10 లక్షలు ఇవ్వాలన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి ఎకరా రూ.6 లక్షలకు కొని ప్రభుత్వానికి రూ.25 లక్షలకు విక్రయించారన్నారు. నియోజకవర్గంలో హంద్రీనీవా ద్వారా 114 చెరువులకు నీళ్లు ఇచ్చే బాధ్యత తనదేనని, టమాటా ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టిస్తామన్నారు.

# జర మావోళ్లను ఇడిశెయ్యరాదు

- తెలంగాణ ఖైదీల క్షమాభిక్ష కోసం కేటీఆర్ ప్రయత్నాలు - దుబాయ్ ప్రభుత్వ అధికారులు, లాయర్లతో సమావేశం
- దుబాయ్ రాజుతో భేటీ.. క్షమాభిక్ష కోసం చర్చలు



హైదరాబాద్ / దుబాయ్ (ప్రశ్న న్యూస్) దుబాయ్‌లోని అవీర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న తెలంగాణ ఎన్నారైల విడుదల కోసం మంత్రి కేటీఆర్ మరోసారి ప్రయత్నిస్తున్నారు. తన దుబాయ్ పర్యటనలో మంత్రి కేటీఆర్ సిరిసిల్ల జిల్లాకు చెందిన ఐదుగురు ఖైదీల విడుదల కోసం తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పెట్టుబడుల పర్యటన కోసం దుబాయ్‌లో పర్యటిస్తున్న కేటీఆర్, ఖైదీల విడుదల అంశాన్ని దుబాయ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో భాగంగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీల కుటుంబ సభ్యులు, బంధువులు, ఈ కేసుని వాదిస్తున్న అరబ్ లాయర్, దుబాయ్‌లో భారత కాన్సుల్ జనరల్ కార్యాలయ అధికారులు, దుబాయ్ ప్రభుత్వ అధికారులతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఇందులో పలువురుతో ప్రత్యేకంగా సమావేశమై కేసు పురోగతి విషయాన్ని తెలుసుకున్నారు. ఖైదీల క్షమాభిక్ష కోసం ముమ్మల ప్రయత్నాలు చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శివరాత్రి రవి, శివరాత్రి మల్లేష్, గొల్లెం నాంపల్లి, దుండగుల లక్ష్మణ్ ,శివరాత్రి హనుమంతులు ఒక కేసులో భాగంగా దుబాయ్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు ఇప్పటికే 15 సంవత్సరాలకు పైగా తమ జైలు శిక్ష పూర్తి చేసుకున్నారు. వీరి విడుదల కోసం మంత్రి కేటీఆర్ స్వయంగా చొరవ చూపి, సుదీర్ఘకాలంగా అనేక ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఈ నేరంలో ప్రాణాలు కోల్పోయిన నేపాల్‌కు చెందిన బాధిత కుటుంబం దగ్గరికి స్వయంగా వెళ్లి మంత్రి కేటీఆర్, దియ్య సొమ్ము (బ్లడ్ మనీ) అందించారు. ఆ తర్వాత ఆ కుటుంబం క్షమాభిక్ష పత్రాన్ని దుబాయ్ ప్రభుత్వానికి సమర్పించి క్షమాభిక్ష కోరడం కూడా జరిగింది. అయితే కొన్ని కారణాలు, నేరం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని దుబాయ్ ప్రభుత్వం క్షమాభిక్షను ఇప్పటిదాకా ప్రసాదించలేదు. ఆరు నెలల కింద మరోసారి మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా దుబాయ్ లాయర్‌కు అవసరమైన ఫీజులు చెల్లించి, తన కార్యాలయ అధికారులను దుబాయ్ పంపించి మరీ ఈ వ్యవహారం తాలూకు పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే బాధ్యత కుటుంబానికి 15 లక్షల రూపాయల నష్టపరిహాన్ని షరియా చట్టం ప్రకారం దియ్యా( బ్లడ్ మనీ) రూపంలో అందించడం జరిగిందని.. ఆ తర్వాత 2013 లోనే నేపాల్ విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకొని క్షమాభిక్షకు అవసరమైన అన్ని రకాల పత్రాలను దుబాయ్ ప్రభుత్వానికి భారత కాన్సుల్ జనరల్ కార్యాలయం ద్వారా అందించడం జరిగిందన్నారు. అయితే ఇప్పటిదాకా నిందితులకు ఉపశమనం లభించలేదని మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుదీర్ఘ కాలం పాటు శిక్ష అనుభవించి జైలు అధికారుల ద్వారా మంచి ప్రవర్తన కలిగిన ఖైదీలుగా నివేదిక కూడా కలిగి ఉన్న తెలంగాణ ఎన్నారైలకు వెంటనే క్షమాభిక్ష ప్రసాదించాలని కోరారు. ఇప్పటికే తెలంగాణ ఎన్నారై ల క్షమాభిక్ష పిటిషన్ దుబాయ్ కోర్టు తిరస్కరించిన నేపథ్యంలో దుబాయ్ రాజు షేక్ మహమ్మద్ ద్వారా క్షమాభిక్ష ప్రసాదిస్తేనే తెలంగాణ ఎన్నారై ఖైదీలకు ఉపశమనం లభిస్తుందని, ఈ దిశగా ప్రయత్నం చేయాలని మంత్రి కేటీఆర్ కోరారు. ఈ విషయంలో దుబాయ్ కాన్సల్ జనరల్ కార్యాలయం చొరవ తీసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జరిగిన బిజినెస్ సమావేశాల సందర్భంగా రాజ కుటుంబానికి అత్యంత దగ్గర ఉన్న పలువురు వ్యాపారవేత్తలతో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి మానవతా దృక్పథంతో తెలంగాణ ఎన్నారైల క్షమాభిక్ష కోసం సహకరించాలని కోరారు. మంత్రి కేటీఆర్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, దుబాయ్ ప్రభుత్వంతో ఈ విషయాన్ని స్థానిక చట్టాల మేర చర్చించేందుకు పనిచేస్తామని మంత్రి కేటీఆర్‌కు హామీ కూడా ఇచ్చారు.

# క్రమబద్ధీకరణతోనే ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు న్యాయం

- సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి - పెన్షన్ సౌకర్యం కల్పించాలి
- సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి - విద్యా వ్యవస్థ కు పునాది సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు
- ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి పరిష్కారానికి కృషి చేస్తా - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులకు పాటు,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్,ఉద్యోగులు, అన్నివర్గాల ప్రజలు ఉద్యమించారు. రాష్ట్రం ఏర్పడితే ఉన్న ఉద్యోగాలతో పాటు మరిన్ని ఉద్యోగాలు వస్తానని ఆశిస్తే నిరాశే ఎదురైంది..రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నసమస్యలు పరిష్కారం కావడం లేదు. విద్యా వ్యవస్థ తో సమాజం అభివృద్ధి అవుతుంది. ఆంగ్లం లో ఉచిత నిర్బంధ విద్యా బోధన కల్పిస్తామని చెప్పారు. విద్యా అంగట్లో సరుకు అయింది. స్థానికత ఆధారంగా సాగిన తెలంగాణ ఉద్యమం రాష్ట్ర ఏర్పడిన తర్వాత స్థానికత ప్రశ్నార్థకంగా మారింది. ప్రైవేట్ విశ్వవిద్యా లయాల్లో సామాజిక న్యాయం, రిజర్వేషన్లు కరువు. ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ప్రధానం. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారు. విద్యా, వైద్యం అందరికీ కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వైద్య సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. సమగ్ర శిక్ష అభియాన్ విద్యా వ్యవస్థకు వారధులు. మహిళా ఉద్యోగికి కల్పించిన ప్రసూతి సౌకర్యం కూడా, ఆడబిడ్డల అందరికీ ప్రసూతి కి ఆరు నెలలు సెలవులు కల్పించాలి. వేత భత్య సవరణ పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా పీ ఆర్ సీ ఇవ్వాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో 1.60 కోట్లు బడ్జెట్ ఐ దింతలు పెరిగినా వేతనాలు మాత్రం ఆ స్థాయిలో పెరగడం లేదు. రాష్ట్ర ఏర్పాటు చేసేటప్పుడు 65 వేల కోట్ల ఉన్న బడ్జెట్ ఐదింతలు బడ్జెట్ పెరిగింది. ఉద్యోగుల వేతనాలు ఐదింతలు ఇవ్వాలి. సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రాథమిక స్థాయి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో అన్ని నివేదికలు రూపొందించి, అడుగడుగునా విద్యా వ్యవస్థ కు అండగా ఉంటున్నాం. ఎన్నికల షెడ్యూలు కు ముందే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలి. ప్రభుత్వానికి లేఖ రాస్తాను. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు అండగా ఉంటా. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట పిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్, రఘువీర్ గౌడ్ ఉన్నారు.

# పాఠశాలలో జన్మాష్టమి వేడుకలు



**కీసర (ప్రశ్న న్యూస్)** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ లోని సెంట్ అంటోని గ్రామర్ హైస్కూల్ లో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణ చూపరులను అలరించాయి. శ్రీకృష్ణ అవతార ముఖ్య ఘట్టాలను, లీలలు, అడ్డంకులు ఎదురైన సమయంలో సహణంతో ఎదుర్కొనే విశేషాల గురించి చిన్నారులకు వివరించారు.

# బండారి లక్ష్మారెడ్డి కి మద్దతు ప్రకటించిన చర్లపల్లి కార్పొరేటర్



**కాప్రా( ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి తమ పూర్తి మద్దతు ఉంటుందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. బుధవారం చర్లపల్లి లోని తన నివాసంలో ఏర్పాటు చేసినా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు పార్టీ ప్రకటించిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ గెలిపిస్తామని వారు తెలిపారు. గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కలసికట్టుగా పనిచేస్తాం అని అన్నారు. అనంతరం ఉప్పల్ నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రజిత కుటుంబాన్ని పరామర్శించిన ఫోటోగ్రాఫర్స్



వాజేడు (ప్రశ్న న్యూస్ )వాజేడు మండలం కొప్పుసూరు గ్రామంలో ఇటీవలే డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన సాధన పల్లి రజిత కుటుంబాన్ని వాజేడు, వెంకటాపురం మండలం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. మృతురాలి భర్త తాజుద్దీన్ వాజేడు లో కైరున్ స్టూడియో నడుపుతూ ఫోటోగ్రాఫర్ గా గుర్తింపు పొంది జీవనం కొనసాగిస్తున్నాడు. వీరి కుటుంబానికి వాజేడు వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు చంద్రకళ అధ్యక్షులు మాటూరి సతీష్, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శోభన్, కోశాధికారి కుప్ప సాంబశివరావు, రాగం సాంబశివరావు,వంకాయల రాము, బన్నీ, బంధ రవి, ఆనంద్, దారిశెట్టి నాగేశ్వరరావు, బొల్లె నరసింహారావు, సాయి, ప్రసాదు, తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో యుబిఐ బ్రాంచి ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 6:** డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ సముదాయం ప్రాగంణంలో ఏర్పాటు చేసిన నూతన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి ని ఈరోజు ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర్ రావు, రీజినల్ హెడ్ కె శ్రీధర్ బాబు, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వి విజయ్ కుమార్ పాల్గొన్నారు. సచివాలయం ఉద్యోగులకు బ్యాంక్ ఉత్తమ సేవలు అందించేందుకు బ్యాంక్ అధికారులు కృషి చేయాలని సి ఎస్ కోరారు. బ్యాంక్ అధికారులతో కలసి సి.ఎస్ స్ట్రాంగ్ రూమ్ , కంప్యూటర్ సెంటర్ ను పరిశీలించారు. ప్రస్తుతం బి.ఆర్.కె.ఆర్ భవన్ లో సేవలు అందిస్తున్న బ్యాంకు బ్రాంచి ఈ రోజు నుండి నూతన కార్యాలయం ద్వారా సేవలు కొనసాగిస్తుందని బ్యాంక్ చీఫ్ మేనేజర్ విజయ్ కుమార్ తెలిపారు. బ్యాంక్ అధికారులు, సిబ్బందికి సిఎస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ అనూష, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాల్వలో పడి వ్యక్తి గల్లంతు

**బాపట్ల** కాలువలో పడి వ్యక్తి గల్లంతు అయ్యాడు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలంలో ఘటన జరిగింది. కోటిపల్లి పెద్ద కాల్వలోకి కాళ్ళు కడుక్కోవడానికి దిగగా కాల్వ ఉరవడి ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి గల్లంతు అయ్యాడు. మృతుడు చెరుకుపల్లి మండలం పులిగడ్డ వారి పాలెం గ్రామానికి చెందిన బోడపాటి రామ్ పవన్ కుమార్( 21). చిన్నపులివర్రు మొక్కజొన్న లారీ లో లోడ్ చేసేందుకు ముఠా తో కలిసి కూలీగా వచ్చాడు. మొక్కజొన్న లోడ్ ఎత్తిన తర్వాత కాళ్లు కడుక్కుందామని కాల్వలోకి దిగినప్పుడు ఘటన జరిగింది.

## ఘనంగా మువ్వ విజయ్ బాబు

# జన్మదిన వేడుకలు

**ఖమ్మం :** ఖమ్మం పొంగులేటి క్యాంపు కార్యాలయం లో డి.సి.సి.బి బ్యాంక్ మాజీ చైర్మెన్ కాంగ్రెస్ నాయకుడు మువ్వ విజయ్ బాబు జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేక్ కట్ చేపించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నియోజక వర్గ అభ్యర్థిగా మువ్వ విజయ్ బాబు దరఖాస్తు చేసుకున్నాడు. గడప గడప కు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని కూడా ఈ రోజు నుండి పొంగులేటి ప్రారంభించారు.

## కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాన్ని బై కాట్ చేసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు

**ఖమ్మం** ఖమ్మం మునిసిపల్ కౌన్సిల్ సమావేశాన్ని కాంగ్రెస్ కార్పోరేటర్లు బాయి కాట్ చేసారు. ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇస్తున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులతో మేయర్ పనులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని కాంగ్రెస్ కార్పొరేటర్ లు డిమాండ్ చేసారు.

## విమానాశ్రయంలో బంగారం, విదేశీ కరెన్సీ స్వాధీనం





**రంగారెడ్డి** శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం, విదేశీ కరెన్సీ పట్టుపడింది. కువైట్, బెహరిన్ నుండి హైదరాబాద్ వచ్చిన ముగ్గురు ప్రయాణికుల నుండి 1.64 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులను చూసిన నిందితుఉ 1253 గ్రాముల బంగారాన్ని పురుషుల బాత్రూంలో వదిలేసి వెళ్లిపోయాడు. మరో ఇద్దరు ప్రయాణికుల నుండి లగేజ్ బ్యాగుల్లో బంగారం స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుండి దుబాయ్ వెళుతున్న మరో ప్రయాణికుడి నుండి 13.19 లక్షల విలువైన ఫారిన్ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు.

## అద్దెకు తీసుకుంటాడు.. అమ్మేస్తాడు

**హైదరాబాద్ : కొందరు** ఉంటారు.. కష్టపడకుండానే విలాసవంతమైన జీవితాన్ని గడపాలని భావిస్తారు. ఇందుకోసం వారు ఏం చేయడానికైనా సిద్ధపడతారు. తమ బ్రెయిన్‌కు పని చెప్పి.. స్కెచ్‌ల మీద స్కెచ్‌లు గీస్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి ఇలాంటి కన్నింగ్ ఐడియాలే చేశాడు. కానీ, కథ అడ్డం తిరిగి.. కటకటాల పాలయ్యాడు. కారు అద్దెకు తీసుకుని.. ఆ కార్లకు తానే ఓనర్ చెప్పకుని వాటిని అమ్ముకునే వాడు ఈ కేటుగాడు. అయితే, మ్యాటర్ రివీల్ అవడంతో.. పోలీసులు అతన్ని చెరసాలకు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. విలాసవంతమైన జీవితం కోసం అడ్డదారులు తొక్కిన ఓ యువకుడు.. అద్దెకు తీసుకున్న కార్లను ఇతర రాష్ట్రాలకు తరలించి అక్రమంగా అమ్మేసేవాడు. తాజాగా చాంద్రాయణగుట్ట పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అతని వద్ద నంచి రూ. 1.20 కోట్ల విలువైన 8 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం.. చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు చంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ మనోజ్ కుమార్.సనత్?నగర్?డీఎన్‌ఎం కాలనీకి చెందిన మొహమ్మద్?అస్లాం నవాజ్(33) 2021లో సనత్?నగర్‌లో కార్ల అద్దె వ్యాపారాన్ని ప్రారంభించారు. నవాజ్ కార్ల యజమానులతో కలిసి లీజు, అద్దె, హైపోథెకేషన్?ఒప్పందాన్ని కుదర్చుకుని కార్లను తన వ్యాపారం కోసం ఉపయోగించుకునేవాడు. నవాజ్.. 8 కార్ల యజమానులతో వేరువేరుగా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. అద్దె పేరు మీద కార్లను తీసుకున్నాడు. రెండు మూడు నెలల పాటు కార్లను బట్టి 20వేల నుంచి 30 వేల వరకు యజమానులకు అద్దె బాగా చెల్లిస్తున్నట్లు నటించాడు.ఆ తర్వాత ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఈ కార్లన్నీ తనవేనని చెప్పి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు మార్టిగేజ్?లోన్?లను తీసుకున్నాడు. తన విలాసవంతమైన జీవితం కోసం వాహన యజమానులకు తెలియకుండా.. అద్దెకు తీసుకున్న కార్లను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లి తక్కువ ధరకు విక్రయించాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. సోమవారం మారుతీవిటారా బ్రీజా కారులో వెళ్తున్న మొహమ్మద్?అస్లాం నవాజ్‌ను చాంద్రాయణగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాలలో విక్రయించిన టాటా ఆలట్రోజ్ , మారుతీ విటారా బ్రీజా, మారుతి సుజుకీ బెలోనో, 5 మారుతి సుజుకీ ఎర్టిగా కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చాంద్రాయణగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జంట జలాశయాలకు

# భారీగా నీరు

**హైదరాబాద్ :** గత మూడు రోజులుగా ఎగువ ప్రాంతాలతో సహా హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షాలకు జంట జలశయాలు అయినటువంటి హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరింది..

రెండు జలాశయాలు కలిపి 12 గేట్లు ఎత్తిన రెవెన్యూ అధికారులు.. 5,500 పైగా క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేసారు.. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు.గత 3 రోజుల నుండి కురిసిన భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతలు నుండి వరద నీరు జంట జలాశయాలకు పోటెత్తింది. వికారాబాద్, పరిగి, చేవెళ్ల, శంకర పల్లి వంటి ప్రాంతాలలో భారీ వర్షం కురవడంతో గండిపేట చెరువు తో పాటు హిమాయత్ సాగర్ కు భారీ వరద నీరు చేరింది..

హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1763.5 అడుగులు కాగా ప్రస్తుతం 1763. 9 అడుగుల కు చేరుకుంది. నాలుగు వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో హిమాయత్ సాగర్ కు రాగా 6 గేట్లను ఎత్తి 4120 క్యూసెక్కుల వరద నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. ఉస్మాన్ సాగర్ కు వరద నీరు పోటెత్తడంతో 2,200 క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో ఉండగా.. 2028 క్యూసెక్కుల వరద నీటిని ఆరు గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి మూసి నదిలోకి విడుదల చేశారు.ఉస్మాన్ సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1790.9. ప్రస్తుత నీటిమట్టం 1789.9 అడుగులకు చేరుకుంది. దీంతో లోతట్టు ప్రాంతాలైన పురానాపూల్, జియాగూడ, అత్తాపూర్, లంగర్ హౌస్ వంటి మూసి పరివాహక ప్రాంత ప్రజలను అలర్ట్ చేశారు. ఈ మేరకు అధికారులు అంతా కలిసి డీసీపీ జగదీశ్వర్ రెడ్డి .. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళమని సూచించారు. అంతేకాదు సర్వీస్ రోడ్లను కూడా పూర్తిగా మూసివేసారు. ప్రజలకు ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది ఉన్నా వెంటనే 100 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అర్ధ రాత్రి సమయంలో నైనా సరే సమాచారం ఇవ్వవచ్చని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసినా.. వరద నీరు భారీగా చేరుకున్నా .. ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని స్తానికులు విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ బీసీ నేతకు కాంగ్రెస్ 'ఆపన్నహస్తం'

**- నక్క ప్రభాకర్ గౌడ్ కు టిక్కెట్ ఇచ్చే ఛాన్స్ - మంత్రి మల్లారెడ్డిని ఓడించేందుకు సరైన అభ్యర్థి - మల్లారెడ్డిపై ఇప్పటికే అనేక భూ కబ్జాల ఆరోపణలు**

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో )**

మేడ్చల్ అపర కుబేరుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, పదుల సంఖ్యలో విద్యాసంస్థలున్న అధిపతి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని ఓడించేందుకు కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది. ఈ మేరకు బలమైన బీసీ నేత, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి, నక్క ప్రభాకర్ గౌడ్ ను హస్తం గుర్తుపై బరిలో దించేందుకు వ్యూహాత్మకంగా ముందడు వేస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఈ బీసీ గౌడన్నకు హస్తం పార్టీ ఆహన్న హస్తం అందించనున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఎలాగైనా వ్యాపారవేత్త మంత్రి మల్లారెడ్డిని ఓడించాలని కంకణం కట్టుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ దిశగా చర్చలు జరిగినట్లు నియోజకవర్గంలో జోరుగా చర్చ నడుస్తోంది. అన్ని అనుకున్నట్టే జరిగితే త్వరలోనే కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థిగా నక్కా ప్రభాకర్ గౌడ్ బరిలోకి దిగి మల్లారెడ్డిని బీసీ ఓటు బ్యాంక్ అస్త్రంతో ఓడించనున్నారు. మరోవైపు బీసీ అభ్యర్థిగా ఇప్పటికే గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన నక్కా ప్రభాకర్, స్వతంత్ర అభ్యర్థిగా మూడో స్థానంలో నిలవడం విశేషం. అయితే ఈసారి ప్రధాన పార్టీ టిక్కెట్ రానుండటంతో ఆశలు భారీగానే ఉన్నాయి. అంతేకాకుండా అన్ని వర్గాల్లో ప్రభాకర్ కు మంచి పేరుంది. ఈ క్రమంలోనే ఆయన మేడ్చల్ ప్రజల నుంచి విశేష ఆదరణ పొందనున్నారని టాక్. మంత్రి మల్లారెడ్డి జిల్లా మొత్తాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి వేశారంటూ ఇప్పటికే అనేక మంది పార్టీ నేతలు, సాధారణ ప్రజలు బహిరంగంగానే తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.

ఈ నేపథ్యంలోనే కబ్జాల మంత్రిగా పేరున్న మల్లారెడ్డిని చిత్తుగా ఓడించేందుకు కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించబోతున్నట్లు హస్తం పార్టీ వర్గాల్లో జోరుగా చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ హైకమాండ్ నుంచి టిక్కెట్ ఆదేశాలు రాగానే ఎమ్మెల్యేగా నక్కా ప్రభాకర్ గౌడ్, బరిలోకి దిగి తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు లెక్క. ఒకవేళ బీసీ అభ్యర్థిగా మంత్రి మల్లారెడ్డిపై గెలిస్తే నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అక్కడి ప్రజలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.



## ఉప్పల్ నియోజకవర్గం

# బిజెపిలో టికెట్ల లొల్లి

**- ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు గట్టి పోటీ ఉందా.?**
**- పార్టీ హై కమాండ్ మదిలో ఆలోచన ఏమిటి.?**
**- ప్రభాకర్ కు వ్యతిరేకంగా ఉప్పల్ బిజెపిలో బీసీ కు టికెట్ ఇవ్వాలని డిమాండ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ లో టికెట్ల లొల్లి మొదలైంది. మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు గట్టి పోటీ ఇవ్వాలని బిజెపి పార్టీ సీనియర్లు ఆలోచనతో ముందుకు వెళ్తున్నారని బిజెపి పార్టీ లో ప్రభాకర్ తప్ప ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి లేడా అని బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ మున్సిపల్ చైర్మన్ గా మూడుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ పొత్తులో భాగంగా మాత్రమే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గెలిచాడని ఒంటరిగా ఎన్ వి ఎస్ ఎస్ గెలిచిన దాఖనాలు ఎక్కడ లేవని మరి ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయని మరి ప్రభాకర్ ఇన్ని సంవత్సరాలు పార్టీకి చేసింది ఏముందని ఎక్కడైనా పార్టీలో కార్యకర్తలను చేర్పించాడా, కార్యకర్తలు గాని నాయకులు గాని ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్నాడా, ఉప్పల్ నియోజకవర్గంలో పది డివిజన్లో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరిగితే ఎక్కడైనా ప్రభాకర్ అభ్యర్థుల్ని గెలిపించుకున్నాడా, హబ్సిగూడ, రామంతపూర్ డివిజన్లో కార్యకర్తలతో నాయకులతో అందరితో కలిసి ఉండే హరీష్, వెంకట్ రావు పార్టీ పరంగా కాక ప్రజలు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఓడించాలని వారిని గెలిపించాలని ప్రభాకర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్యకర్తలకు చేసింది ఏమీ లేదని కొంతమంది బిజెపి సీనియర్ నాయకులు పార్టీ అధిష్టానానికి ప్రభాకర్ కి టికెట్ ఇవ్వద్దని ప్రభాకర్ కు వాటావో ఉప్పల్ కు బచావో అనే నినాదంతో పార్టీ పెద్దన్ని కలిసారు.

ఈసారి బీసీ అభ్యర్థికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ టికెట్ ఇవ్వాలని ఉప్పల్ నియోజకవర్గంలో బహుజనులు అధిక శాతం ఉండడం అన్ని పార్టీల నుంచి అగ్రకులాలు పోటీలో ఉండడం బీసీ అభ్యర్థిని ఇక్కడి నుంచి పోటీలో నిలబెడితే సునాయాసంగా విజయం సాధిస్తారని పార్టీకి సేవ చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే నాయకులు ఎంతో మంది బిజెపి పార్టీలో ఉన్నారని అండ బలం అర్థబలం ఉన్న నాయకులు ఉప్పల్ నియోజకవర్గంలో చాలామంది ఉన్నారని ఒక ప్రభాకర్ తప్ప మిగతా వాళ్ళు పోటీ చేసే అవకాశం అధిష్టానం క ల్పి ం చ క పో వ డ ం శోచనీయమని ఈసారి బీసీ వర్గానికి చెందిన నాయకుడికి పార్టీ టికెట్ ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఒంటెద్దు పోకడలకు బిజెపి పార్టీ సీనియర్లు చాలామంది పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని కొత్త అభ్యర్థిని ఉప్పల్ నియోజకవర్గం నుండి పోటీలో పెడితే ప్రతి ఒక్కరు సహకరిస్తారని పార్టీ విజయ అవకాశాలు కూడా మెండుగా ఉంటాయని నాకు ఎదురులేదని ఎన్నడూ లేని విధంగా ప్రభాకర్ స్టేట్ ఆఫీస్ కి తన అనుచరులు పంపించి తనకు టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని అధిష్టానానికి తెలపడం ప్రభాకర్ కు టికెట్ రాదని సంకేతాలు ఉండడంతో తన అనుచరులతో పార్టీ అధిష్టానానికి తనకే టికెట్ కేటాయించాలని చెప్పిస్తున్నా డన్నారు. ఏది ఏమైనా ఈసారి బిజెపి పార్టీలో ఉప్పల్ నియోజకవర్గం నుండి కొత్త అభ్యర్థికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే ప్రభాకర్ కి టికెట్ రాదని ఆలోచనతోనే ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నాడని గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే డిపాజిట్లు కూడా రాని ప్రభాకర్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అంగ బలం అర్థ బలం ఉంటే తప్ప విజయ అవకాశాలు వరించవని ప్రభాకర్ ఇంటికి వెళ్లే కార్యకర్తలకు కనీసం చాయి, నీళ్లు కూడా ఇవన్నీ ప్రభాకర్ కి టికెట్ ఇస్తే మరోసారి ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీకి డిపాజిట్లు గల్లంతవుతాయని అధిష్టానం పెద్దలు ఆలోచించి బలమైన నాయకుడికి ప్రజలతో సంబంధాలు ఉన్న నాయకుడికి బిజెపి పార్టీ నుంచి టికెట్ ఇస్తే గ్రూపులన్నీ పక్కనపెట్టి పార్టీ విజయవకాశాలకు అందరం కృషి చేస్తామని బిజెపి సీనియర్ నాయకులు అంటున్నారు.

పదిమందిని పార్టీ ఆఫీస్ కి పంపించి తనకే టిక్కెట్ ఇవ్వాలని చెప్పించడం ఎంతవరకు సబబు అని తనకు టిక్కెట్టు రాదనే భయంతో కొందరితో ప్రభాకర్ అలా చేస్తున్నాడని అధిష్టానానికి సీనియర్లు ఎప్పుడో ఫిర్యాదు చేశామని ఎన్ వి ఎస్ ఎస్ కు టికెట్ ఇస్తే మాత్రం చాలామంది సీనియర్లు పార్టీకి దూరమవుతారని కొత్త అభ్యర్థిని ఇక్కడి నుంచి పోటీలో నిలపాలని సీనియర్లు ముక్తకంఠంతో అధిష్టానానికి ఫిర్యాదు చేశామని తెలిపారు.

## ఆ బ్రిడ్జిపై రాకపోకలు నిషేధం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిండిపోయాయి. అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మూసీ నది ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తోంది.

దీంతో అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ముసారాంబాగ్ వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. మూతపడిన వరద దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా.. మంగళవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ వరద కాల్వలుగా మారాయి. పలు ప్రాంతాల్లో మోకాళ్ల లోతుకు వర్షపు నీరు చేరింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని నగరవాసులకు జీహెచ్ఎంసీ అధికారులు విజ్ఞప్తి చేశారు. నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా పలుచోట్ల వాహనాలు కొట్టుకుపోయాయి.

ప్రధాన రహదారులపైకి చేరిన వరద నీటిలో ద్విచక్రవాహనాలు, కార్లు ఇరుక్కుపోయి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ముసాపేట మెట్రో స్టేషన్ కింద వరద నీరు భారీగా నిలిచిపోయింది. దీంతో కూకట్ పల్లి వైపు వెళ్లే వాహనాలు, అక్కడి నుంచి ఎర్రగడ్డ వైపు వచ్చే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.దీంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

ఆరంగర్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులు వరదలో చిక్కుకున్నాయి. దీంతో జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్, ట్రాఫిక్ పోలీసులు అతికష్టమ్మీద వారిని బయటకు తీశారు. బుధవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించిన నేపథ్యంలో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. ఏదైనా సహాయం కోసం ఉఊఓఅ హెల్ప్‌లైన్ నంబర్ 040-21111111, డయల్ 100, 9000113667కు కాల్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి పరిసర ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఎఓఆ ప్రకారం, దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాల వెంబడి వాయువ్య మరియు ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. గంటకు 10-12 కి.మీ వేగంతో ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున మంగళవారం నగరానికి ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## మండలంలో కొనసాగుతున్న బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

**తుగ్గలి** తుగ్గలి మండల వ్యాప్తంగా బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం రోజున నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యామ్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని రాంపల్లి,జి జి రాళ్ల,డీసీ కొండ,పెండేకల్ మరియు ఎద్దుల దొడ్డి గ్రామాలలో రతెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు ఆయా గ్రామాల నాయకులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండలం పార్టీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,పార్టీ యూనిట్ ఇన్చార్జ్ శ్రీనివాసులు గౌడ్,ఎద్దులదొడ్డి సర్పంచ్ విజయ్,వీరేష్,నునుసురాల్ల బూత్ కన్వీనర్ మహేష్ గౌడ్ ఆయా గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 15వ తేదీకి శ్రీనివాస సేతు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**తిరుపతి** శ్రీనివాస సేతును సెప్టెంబరు 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిచే ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం టీటీడీ పరిపాల భవనంలోని తన ఛాంబర్ లో టీటీడీ జేఈవోలు సధా భార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, టీటీడీ, మున్సిపల్ అధికారులతో శ్రీనివాస సేతు నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీనివాస సేతు నిర్మాణ పనులు సెప్టెంబరు 15వ తేదీకి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ డివైడర్లు, కాలువలు, ఫుట్‌పాత్‌లు, వీధుల ఆధునీకరణ, పెయింటింగ్, క్రాష్ బ్యారియర్లు, బి.టి.రోడ్డు, సుందరీకరణ తదితర పనులను సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు

. సెప్టెంబరు 12వ తేదీ నుండి శ్రీనివాస సేతుపై ట్రైయల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ హరిత, ఎఫ్ ఏ అండ్ సిఏఓ బాలాజీ, సిఈ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎస్ఇ మోహన్, ఈఈ చంద్ర శేఖర్, ఆఫ్కాన్స్ ప్రాజెక్టు డైరెక్టర్ మురుగేషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న



# చంద్రబాబు సృష్టించిన బోగస్ కంపెనీలు ఇవే

తీసుకున్నట్లు ఐటీ శాఖ గుర్తించింది. ఈ కేసులో ఐటీ శాక అధికారులు దర్యాప్తు సాగిస్తోన్న కొద్దీ.. కొత్త విషయాలు వెలుగులోకి వస్తోన్నాయి. దీనిపై చంద్రబాబు తొలిసారిగా బహిరంగంగా స్పందించారు. అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయొచ్చని అంచనా వేశారు. తనపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు వైసీపీ ప్రభుత్వం దిగుతోందని మండిపడ్డారు. తాను నిప్పునని, ఎలాంటి సాక్ష్యాలు లేకపోవడం వల్ల ఏ కేసులో ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. చంద్రబాబుకు ఐటీ నోటీసులపై తాజాగా వైఎస్ఆర్సీపీ పార్లమెంటరీ పార్టీ చీఫ్ వీ విజయసాయిరెడ్డి స్పందించారు. కోటి రూపాయలంటే ఒక టన్ను స్టీల్ అనే పదజాలాన్ని కూడా చేర్చాలని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చేర్చాలంటూ ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కోరుకుంటోన్నారని సెటైర్లు వేశారు. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ యాజమాన్యానికి వారు మెయిల్స్ మీద మెయిల్స్ పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. టన్ను స్టీల్ అనే పదాన్ని కోటి రూపాయలకు ప్రత్యామ్నాయంగా వాడిన ఆ క్రెడిట్ కూడా చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు. కొత్త కొత్త టెక్నాలజీని కనుగొన్న చంద్రబాబుకు ఈ పదాలను కూడా సృష్టించగలరని వ్యాఖ్యానించారు. స్టీల్ టన్నుల పేరుతో షాపూర్జీ పల్లోంజీ నుంచి నేరుగా 18.93 కోట్ల రూపాయలను చంద్రబాబు అందుకున్నాడని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బోగస్ కంపెనీలైన హయగ్రీవ- రూ.11.12 కోట్లు, షకలక, అన్నై- రూ.33.76 కోట్లు, ఎవరెట్, నయోలిన్- రూ.50.43 కోట్లు, పార్ ట్రేడింగ్ నుంచి 9.42 కోట్ల రూపాయలను చంద్రబాబు మళ్లించాడని ఆరోపించారు. అలాగే ఫొనిక్స్- రూ. 18.14 కోట్లు, లక్ స్టోన్- రూ. 1.23 కోట్ల రూపాయలను మళ్లించాడని, అవన్నీ బోగస్ కంపెనీలేనని, సూట్‌కేసుల్లో డబ్బులను తీసుకోవడానికే వాటిని స్థాపించినట్లు చూపించాడని ధ్వజమెత్తారు. ఇవికాకుండా దుబాయ్‌లో దినార్ల రూపంలో అందినవి మరో 15.13 కోట్ల రూపాయలు ఉన్నాయని, ఈ వివరాలు ఫేక్ అని చెప్పే దమ్ముందా? అంటూ సవాల్ విసిరారు.

# తన అరెస్టుపై చంద్రబాబు సంచలనం

రైతులకు కూడా చెప్పకుండా భూముల్లో కాలువలు తవ్వుతున్నారని తప్పులను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి పని అయినా చేశారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని అంగళ్లు, పుంగనూరులో వైసీపీ నాయకులు నాపై హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. హత్యాయత్నం చేసి తిరిగి తనపైనే కేసులు పెట్టారని నేను చెబితేనే దాడులు చేసినట్లు ఒత్తిడి చేస్తూ స్టేట్మెంట్ రాయిస్తున్నారని ఆరోపించారు. ఎన్?ఎస్?జీ భద్రత ఉన్న నాపై వైసీపీ నేతలు రాళ్లదాడి చేశారన్నారు. తనపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని విమర్శించారు.

### యువగళంపై దాడులు చేసి రివర్స్ కేసులు పెట్టారు

కుప్పంలో పోటీ చేసేది నేను అని చెప్పుకోవాలా? ప్రజాసమస్యలపై మాట్లాడితే రౌడీలతో దాడులు చేస్తున్నారని వివేకాను హత్య చేసి మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాస్తారని మండిపడ్డారు. అనేక రకాలుగా అపవాదులు వేశారు రివర్స్ లో కేసులు పెడుతున్నారు - యువగళంకు వచ్చి దాడులు చేసి వాళ్లపైనే కేసులు పెడుతున్నారని విమర్శించారు. రివర్స్ టెండరింగ్ పెట్టి రివర్స్ పాలనకు తెరతీశారున్నారు. జగన్ రెడ్డికి బటన్ నొక్కడం ఒక్కటే తెలుసని ప్రజలకు ఇచ్చిన డబ్బులు కంటే పేపర్ ప్రకటనలకు ఎక్కువ ఇచ్చారన్నారు. తాను ష్యూరిటీ ఇస్తున్న పేదలను ధనవంతులుగా మారుస్తానని చంద్రబాబు హామీట్క ఇచ్చారు.

### అరాచక పాలన అంతానికి ఇంటికొకరు రావాలి

కురుక్షేత్రం, రామాయణంలో ధర్మం గెలిచినట్లు మనం గెలుస్తున్నాం అరాచక పాలన అంతం కోసం ఇంటికి ఒకరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పుంగళూరు, అంగళ్లు ఘటనల్లో చంద్రబాబుపై ఏ వన్ గా కేసు నమోదు చేశారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ తెచ్చుకోలేదు. ఇతర నిందితులు తెచ్చుకున్నారు. అయితే ఈ అంశాన్ని సుప్రీంకోర్టులో ప్రభుత్వం సవాల్ చేసింది. ఈ కేసులోనే చంద్రబాబును అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. తనకు సమాచారం ఉండటంతోనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో జోరుగా సరోగసీ దందా

అధికారులు సరోగసికి అనుమతిస్తారు. ఇటీవల కాలంలో సరోగసికి ఒప్పుకున్న కొందరు మహిళను అధికారులు ప్రశ్నించగా వారిలో ఒకరిని ఢిల్లీ నుంచి, ఇంకొకరిని ఏపీ నుంచి తీసుకొచ్చినట్టు తెలిసింది. వారిని పరోపకార అద్దె గర్భం కోసం తీసుకురాలేదని డబ్బు ఆశచూపి తీసుకొచ్చినట్టు తెలిసింది. అయితే సరోగేట్ తల్లి వివరాలు, మ్యారిటల్ స్టేటస్‌కు సంబంధించిన అంశాల్లో వాళ్లు చెప్పిన వివరాల్లో పొంతన లేకపోవటంతో ఆరా తీసిన అధికారులకు ఆ అద్దె తల్లులకు ఇప్పటికే పిల్లలు ఉన్నట్లు తేలింది. సరోగసి పేరుతో వ్యాపారం కోసమే వాళ్లను తీసుకొచ్చినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే అద్దె గర్భం ద్వారా పిల్లలను పొందాలనుకుంటున్న వారు రోజు రోజుకు పెరిగిపోవటంతో అక్రమార్కులు దీన్ని క్యాష్ చేసుకునేందుకు చూస్తున్నారు. అద్దె గర్భాల కోసం వస్తుంది ఎక్కువగా ఎన్నారై జంటలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే కావటంతో వాళ్లు ఎంత డబ్బు పోసేందుకు కూడా వెనకాడటం లేదు. ఇలాంటి వారి కోసం పేద మహిళలను డబ్బు ఆశ చూపించి అక్రమార్కులు ఈ దందాలోకి తీసుకొస్తున్నారు. చట్టవిరుద్ధమైన సరోగసి విధానాలపై అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను ఉల్లంఘిస్తూ జరుగుతున్న సరోగసి దందాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. బయటకు వచ్చినవే ఇవైతే ఇంకా రాకుండా చీకట్లోనే జరుగుతున్నవి ఇంకెన్నో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# అభ్యర్థుల జాబితా ఇప్పుడే తేల్చలేం

పీఈసీ సభ్యులతో పాటు డీసీసీ, మాజీ మంత్రులు సీనియర్ నేతల నుంచి సలహాలు సూచనలు వచ్చాయని వాటిని పరిగణలోకి తీసుకుంటామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి విషయాలు పరిగణలోకి తీసుకోవాలనే అంశాలను సమావేశంలో చర్చించినట్లు భట్టి తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ ను చాలా మంది కలిసి వారి వారి అభిప్రాయాలు చెప్పారని, వాటిని కూడా కమిటీ సేకరిస్తున్నట్లు చెప్పారు. ఆయా అంశాలను పరిగణలోకి తీసుకుని తదుపరి సమావేశంలో నిర్ణయిస్తారని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు. సీడబ్ల్యూసీ సమావేశాలు ఉన్నందు వల్ల అవి పూర్తి అయ్యే వరకు తిరిగి స్క్రీనింగ్ కమిటీ సమావేశం అయ్యే అవకాశాలు లేవని చెప్పుకొచ్చారు. అయితే సెప్టెంబర్ 18 నుంచి పార్లమెంట్ సమావేశాలు ఉన్న సంగతి తెలిసిందే. అవి ముగిసిన తర్వాతే కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా ఉంటుందని రాజకీయ నిపుణులు అంటున్నారు. తెలంగాణలో విజయంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టిన కాంగ్రెస్ పార్టీ.. పార్టీ నేతలు మొత్తం హైదరాబాద్ కు తరలి వచ్చేలా సన్నాహాలు చేస్తున్నారు. పార్టీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరపాలని నిర్ణయించింది. కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన సీడబ్ల్యూసీ కార్యవర్గ పునర్ వ్యవస్థీకరణ అనంతరం జరుగుతున్న తొలి సమావేశం ఇదే కానుంది. ఈ సమావేశం హైదరాబాద్‌లో జరపాలని తెలంగాణ పీసీసీ ప్రతిపాదించింది. సమావేశంతో రాష్ట్ర కాంగ్రెస్ లో జోష్ వస్తుందని భావిస్తోంది. దీనికి అధిష్ఠానం ఒప్పుకుంది.

### కాంగ్రెస్ మఖ్యనేతలంతా హైదరాబాద్ రాక

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకాగాంధీతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా 39 మంది వర్కింగ్ కమిటీ సభ్యులు ఈ సమావేశం కోసం రాష్ట్రానికి రానున్నారు. అగ్రనేతల రాకతో తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ రానుంది. సీడబ్ల్యూసీ సమావేశం చివరి రోజు సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజు కావడంతో ఆ వేడుకల్లో సోనియాగాంధీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సమావేశాలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సైరన్ మోగించనుంది.

### 18వ తేదీన బీఆర్ఎస్ సర్కార్ పై చార్జిషీట్

పదహారో తేదీన సిడబ్ల్యూసీ ప్రతినిధుల సమావేశం జరుగుతుందని కాంగ్రెస్ నేత కేసీ వేముగోపాల్ ప్రకటించారు. పదిహేడో తేదీన సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ ప్రెసిడెంట్లు, సీఎల్పీ నేతలు సమావేశం అవుతారు. 17వ తేదీన మెగా ర్యాలీలో చేపడతామన్నారు. ఈ ర్యాలీలో ఐదు డిక్లరేషన్లను ప్రకటించనున్నారు. పద్దెనిమిదో తేదీన బీఆర్ఎస్ ప్రభుత్వంపై చార్జిషీటు విడుదల చేస్తామని వేణుగోపాల్ ప్రకటించారు. అభ్యర్థుల జాబితాను కూడా అప్పటికల్లా ఖరారు చేసే అవకాశం ఉంది.

# ముందు మీ నాన్నను ఒప్పించుకోండి, తర్వాత మద్దతు కోరండి

ఆరుగురు మహిళలు మాత్రమే ప్రాతినిథ్యం వహించారని, 2018 ఎన్నికలప్పుడు కేవలం నలుగురు మహిళా అభ్యర్థులు మాత్రమే ఉన్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్సీ కవిత ముందు ఇక్కడ మహిళల ప్రాతినిథ్యం పెంచేలా తన తండ్రిని ఒప్పించాలని సూచించారు. తర్వాత మహిళా ప్రాతినిథ్యం విషయంలో దేశానికి ఒక దిక్సూచిగా నిలవాలని సూచించారు. "మహాత్మా గాంధీ చెప్పినట్లు మీరు చూడాలి అనుకుంటున్న మార్పు, మీ నుంచే మొదలు పెట్టండి. మీ పార్టీ పుట్టిన దగ్గర నుంచి 5 శాతం కూడా మహిళలకు సీట్లు ఇవ్వలేదు. నా అభిప్రాయంతో పాటు, ఇటీవల బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా కూడా పంపుతున్నా. జాబితాతో పాటు ఒక కాలిక్యులేటర్ లింక్ కూడా పంపిస్తున్నా. బీఆర్ఎస్ జాబితా చూసి 33 శాతం ఇచ్చారా? లేదా? లెక్కబెట్టండి. మహిళా ప్రాతినిథ్య బిల్లుకు మద్దతు కూడగట్టే ముందు మీ తండ్రితో ఈ విషయం గురించి చర్చ చేయాలని మనవి" అంటూ వైఎస్ షర్మిల లేఖలో వివరించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మళ్లీ ఈడీ కదలికలు

ప్రశ్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ లాబీలో నగదు ట్రాన్సాక్షన్స్ విషయంలో బుచ్చిబాబు పాత్ర కీలకమని ఈడీ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే గతంలో బుచ్చిబాబును చాలా సార్లు ప్రశ్నించి అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు. మళ్లీ ఏ అంశాలపై ప్రశ్నిస్తున్నారన్న దానిపై స్పష్టత లేదు. ఆయితే ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసులో కవితను ఎప్పుడైనా అరెస్టు చేయవచ్చని ప్రచారం జరుగుతున్న సమయంలో హఠాత్తుగా సీన్ మారిపోయింది. పలువురు అప్రూవర్లుగా మారేందుకు సిద్ధపడటం దానికి సీబీఐ, ఈడీ అంగీకరించడం, వారు బెయిల్ పొందడం జరిగిపోయాయి. అయితే సౌత్ లాబీకి చెందిన వారికి మాత్రమే ఈ ఆప్షన్ లభించింది. ఉత్తరాదికి చెందిన వారు మాత్రం ఇంకా జైల్లోనే మగ్గుతున్నారు. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు ఇప్పటి వరకు బెయిల్ లభించలేదు. ఇప్పుడు హఠాత్తుగా మళ్లీ ఢిల్లీ లిక్కర్ స్కాంలో పరిణామాలు వేగంగా మారడం వెనుక ఏమైనా కొత్త పొలిటికల్ డెవలప్ మెంట్స్ ఉన్నాయా అన్న అనుమానాలు ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. బీజేపీ విషయంలో బీఆర్ఎస్ దూకుడు పూర్తిగా తగ్గడమే కాక బీఆర్ఎస్ విస్తరణ గురించి కేసీఆర్ ఆలోచించడం మానేసారు. అలాగే గతకొంత కాలంగా మహారాష్ట్రలోను పర్యటనలు తగ్గించుకున్నారు. ఇదిలా ఉండగా హటాత్తుగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్ళీ తెరమీదకు రావడంతో ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. మరీ ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయో వేచి చూడాల్సిందే.

# మోతెక్కిపోనున్న తెలంగాణ

పుంజుకుంటుందని, కేసీయార్ ను జనాలు దూరంపెడతారని కాంగ్రెస్ నమ్ముతోంది. ఇదే సమయంలో బీజేపీ కూడా విమోచన దినోత్సవాన్ని పెద్దఎత్తున జరపాలని డిసైడ్ అయ్యింది. ఇందుకోసమని ప్రత్యేకంగా వరంగల్లో పెద్ద కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తోంది. భారీ బహిరంగసభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను పిలిపించాలని కూడా డిసైడ్ అయ్యింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దగ్గరుండి చూసుకుంటున్నారు. మరి రెండుపార్టీలు చేస్తున్న ఏర్పాట్లను చూసిన తర్వాత కేసీఆర్ ఊరుకోరు కదా. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 కార్యక్రమాన్ని ఎలా జరపాలనే విషయమై ఆలోచన మొదలుపెట్టారు. మంత్రులు, పార్టీలోని సీనియర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. అధికారంలో ఉందికాబట్టి కేసీయార్ తలచుకుంటే ఏర్పాట్లు ఎంత ఘనంగా అయినా చేయగలరు. కాబట్టి మూడుపార్టీలు తెలంగాణా విమోచన దినోత్సవాన్ని ఎంత వీలుంటే అంత ఘనంగా జరపాలని డిసైడ్ అయి ఏర్పాట్లలో మునిగిపోయాయి. అందుకనే రాబోయే తెలంగాణా విమోచన దినోత్సవం నాడు తెలంగాణాలో మోతెక్కిపోబోతోంది. మరి మూడు పార్టీలు నిర్వహించబోయే కార్యక్రమాలను జనాలు ఎలా రిసీవ్ చేసుకుంటారు ? ఎవరిని ఆధరిస్తారో చూడాల్సిందే.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రజల్ని ముందుజాగ్రత్తగా తరలించే యత్నం చేసారు. ఇక వాయవ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఉన్న అల్పపీడనం బలహీనపడింది. దీని ప్రభావంతో హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, మాదాపూర్, కూకట్‌పల్లి, నిజాంపేట, బాచుపల్లి, గాజులరామారం, మియాపూర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం, కుత్బుల్లాపూర్ జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, సూరారం, బేగంపేట, ఎస్సార్‌నగర్, బోయిన్‌పల్లి, కొంపల్లి, తార్నాక, హబ్సిగూడ, లాలాపేట, నాచారం, మల్లాపూర్, తిరుమలగిరి, అల్వాల్, జవహర్‌నగర్‌లో దాదాపు 30 నిమిషాల పాటు కుండపోత వర్షం కురిసింది. హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోనూ భారీ వర్షం కురిసింది. రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. అలాగే గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.

# మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతం

ప్రపంచంలోనే మరెక్కడా లేని అత్యంత భారీ పంపులతో నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి దక్షిణ తెలంగాణ ప్రజల తాగునీరు, సాగునీరు అవసరాలను ఎత్తిపోతలు తీర్చనున్నాయని సీఎం కేసీఆర్ వివరించారు. ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ దార్శనికతతో అనేక అడ్డంకులను దాటుకుని మోక్షం లభించడం చారిత్రక సందర్భమని స్పష్టం చేశారు. దశాబ్దాల కల సాకారమవుతున్న చారిత్రక సందర్భంలో దక్షిణ తెలంగాణ రైతాంగానికి ప్రజలకు ఇది గొప్ప పండుగ రోజని సీఎం స్పష్టం చేశారు. 17న ఉమ్మడి పాలమూరు- రంగారెడ్డి జిల్లాల్లోని పల్లె పల్లెనా ఊరేగింపులతో ఈ విజయాన్ని పెద్ద ఎత్తున సంబురాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రారంభానికి పల్లె పల్లె నుంచి సర్పంచులు సహా తరలివచ్చే ప్రజలు కలషాలు తెచ్చుకుని వాటితో తీసుకెల్లిన కృష్ణా జలాలతో ఆయా గ్రామాల్లో దైవాల పాదాలను అభిషేకించి మొక్కులు చెల్లించుకోవాలని సీఎం కేసీఆర్ కోరారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం కేసీఆర్ సచివాలయంలో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టుల పనులను సమీక్షించారు. ప్రాజెక్టు పరిధిలో కాల్వల తవ్వకం అందుకు సంబంధించి భూ సేకరణ సహా అనుబంధ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటికే డ్రై రన్ ట్రయల్స్ పూర్తి చేసుకుని.. వెట్‌రన్‌కు సిద్ధంగా ఉందని సమావేశంలో ఇంజినీరింగ్ అధికారులు సీఎం కేసీఆర్‌కు వివరించారు. ఇంజనీర్ల సూచనల మేరకు 16న సీఎం కేసీఆర్ వెట్ రన్ ప్రారంభించాలని నిర్ణయించారు. కృష్ణా నదికి అనుసంధానించి, (శ్రీశైలం ఫోర్ ఫ్లో వద్ద) నార్లాపూర్ వద్ద నిర్మించిన ఇన్‌టేక్ వద్దకు చేరుకొని అక్కడ స్విచ్ ఆన్ చేసి పంపులను ప్రారంభిస్తారు. వెట్ రన్ ద్వారా బాహుబలి పంపుల గుండా ఎగిసిపడే కృష్ణా జలాలు సమీపంలోని నార్లాపూర్ రిజర్వాయర్‌కు చేరుకోనున్నాయి. మోటార్లు ఆన్ చేసిన వెంటనే సీఎం కేసీఆర్ నార్లాపూర్ రిజర్వాయర్ వద్దకు చేరుకుని రిజర్వాయర్‌కు ఎత్తిపోతల ద్వారా చేరుకుంటున్న కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. తెలంగాణ సాగునీటి రంగం చరిత్రలో మరో సువర్ణధ్యాయం లిఖించనున్నది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తెలంగాణను సస్యశ్యామలం చేసే పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకుంటున్న చారిత్రక సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రతి పల్లె నుంచి సర్పంచులు గ్రామస్తులు బహిరంగసభకు హాజరుకావాలన్నారు. ప్రారంభోత్సవం సహా బహిరంగ సభ నిర్వహణ, మహబూబ్‌నగర్- రంగారెడ్డి జిల్లాల పల్లెలనుంచి ప్రజలను ప్రారంభోత్సవానికి తరలించేందుకు చేపట్టాల్సిన రవాణా ఏర్పాట్లు, భోజన ఏర్పాట్లు ప్రభుత్వమే నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

# తాడిచెట్టు పైనుంచి జారిపడ్డ కిషన్ ముదిరాజ్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల్ మైలారం గ్రామంలో తాడిచెట్లు రోజు ఎక్కుతూనే ఉన్నాడు రోజువారి పనిలో భాగంగా తాడి చెట్లు గీసుకొని జీవనం సాగిస్తున్న కిషన్ ముదిరాజ్ తన పని తాను చేసుకుంటూ ఉండగా అలాంటిది గీత కార్మికుడు కిషన్ పెద్ద తాడిచెట్టు మీది నుంచి కిందకి జారీ పడ్డాడు తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించారు

# పేరు మార్పు ఖాయమేనా.?

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జీ 20 దేశాధినేతలకు పంపిన ఆహ్వాన పత్రికల్లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ముద్రించడంతో దేశంలో చెలరేగిన రాజకీయ దుమారం కొనసాగుతుండగానే మరో వివాదం తెరపైకి వచ్చింది. తాజాగా ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్ అని ముద్రించి ఉన్న ప్రకటనను విడుదల చేయడం తాజాగా మరో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే రానున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్న ఊహాగానాలకు మరింత బలం చేకూర్చినట్లయింది. ఏసియన్ ఇండియా సమ్మిట్, ఈస్ట్ ఏసియా సమ్మిట్‌లకు ప్రధానమంత్రి హాజరు కానున్న వేళ.. ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్ పేరుతో విడుదల చేసిన ప్రకటనలు మరోసారి దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈనెల 6, 7 వ తేదీల్లో ఇండోనేషియా వేదికగా జరుగుతున్న 20వ ఏసియన్ -ఇండియా సమ్మిట్, 18వ ఈస్ట్ ఏసియా సమ్మిట్‌లలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అక్కడికి వెళ్లారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో ప్రధాని పర్యటనకు సంబంధించి ప్రధానమంత్రి కార్యాలయం ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది. అయితే ఈ ప్రకటనను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ ప్రకటనలో భారత ప్రధానమంత్రిని ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్‌గా పేర్కొనడంతో ఇండియా అనే పేరును భారత్‌గా మార్చుతున్నారనే వార్తలకు మరింత జోరందుకున్నాయి. అయితే ఇప్పటికే ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే పేరుతో విడుదల చేసిన జీ 20 ఆహ్వాన పత్రికలపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా తాజాగా భారత ప్రధాని పేరును ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్‌గా ప్రచురించడంపైనా మండిపడుతున్నాయి. ఈ క్రమంలోనే దీనిపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. 20 వ ఏసియన్ - ఇండియా సమ్మిట్, ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా అనే రెండు పదాలను ఒకే ప్రకటనలో విడుదల చేయడాన్ని తప్పుపట్టిన జైరాం రమేశ్ ఇది బీజేపీ గందరగోళంలో పడిందని మండిపడ్డారు. ఇది చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం ఎంతటి గందరగోళంలో ఉందో అర్థమవుతోందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఇండియా అనే పేరును పెట్టుకోవడంతో బీజేపీ నాయకుల్లో భయం నెలకొని ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. జీ 20 దేశాధినేతలకు ఇచ్చే విందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికల్లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు అధికారులు అధికారిక ఆహ్వానాన్ని పంపారు. అందులో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకి బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ప్రచురించడంతో దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు తెరలేచింది. ఈ క్రమంలోనే ఈనెల 18 నుంచి 22 వరకు కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ప్రత్యేక పార్లమెంట్ సెషన్‌లో ఇండియా పేరును భారత్‌గా మార్చనున్నారనే ఊహాగానాలు వినిపించగా.. తాజాగా ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా పేరుతో ప్రకటన విడుదల చేయడం వాటికి బలాన్ని చేకూర్చాయి.

# వైకాపాలో చేరికలు

**కాకినాడ** వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఇతర పార్టీలకు చెందిన నాయకులు వైసిపిలో చేరేందుకు ముందుకు వస్తున్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తెలిపారు. కాకినాడ రమణయ్యపేట వైద్యనగర్ లోగల ఎమ్మెల్యే కన్నబాబు క్యాంప్ కార్యాలయంలో పార్టీ జాయినింగ్స్ జరిగాయి. కార్యక్రమానికి నేమాం గ్రామ సర్పంచ్ చిన్నా అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీలో చేరేందుకు వచ్చిన నాయకులకు వైసిపి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిన్నా, కాకినాడ రూరల్ జెడ్.పి.టి.సి. నురుకుర్తి రామకృష్ణ లు మీడియాతో మాట్లాడారు. అదేవిధంగా పండూరు పి.ఎ.సి.ఎస్. సి.ఇ.ఒ.గా నియమితులైన గొల్లపల్లి సత్తిబాబు రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబును మర్యాదపూర్వకం గా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి. నందిపాటి శ్రీను, నందిపాటి ధర్మరాజు, నండూరి రాంబాబు, నందిపాటి సత్తిబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# వివోయే యానిమేటర్ల అందోళన

**కాకినాడ** వివోఏ యానిమేటర్లుకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ యానిమేటర్ల ఆందోళనకు దిగారు. జిల్లా కేంద్రమైన కాకినాడలోని డి.ఆర్.డి.ఏ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో యానిమేటర్లు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వివోఏ సంఘం జిల్లా అధ్యక్షురాలు గండి మేరి, సిఐటియు నాయకులు చెక్కల రాజకుమార్ లు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో కాకినాడ, కరప, కాజులూరు, కోటనందూరు,ప్రత్తిపాడు మండలాలలో యానిమేటర్ల అక్రమ తొలగింపుకు పాల్పడి, తమ కార్యకర్తలకు ఉద్యోగాలు వేయించుకున్నారని విమర్శించారు. మూడేళ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న యనిమేటర్లను తొలగించాలని ప్రభుత్వం ఇచ్చిన జారీ చేసిన జివోను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ ధర్నా కార్యక్రమంలో సంఘం నాయకులు ఫణిలక్ష్మీ, రత్నం, జగ్గవేణి, వరలక్ష్మీ, దేవి, రమ్య, కృష్ణవేణి, మేరి, ఎం.పి.రాజు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 8న సిపిఐ బస్సు యాత్ర ముగింపు

**కాకినాడ** సి.పి.ఐ. ఆధ్వర్యంలో నిర్వహించిన బస్ యాత్ర ముగింపును పురస్కరించుకుని ఈనెల 8వ తేదీన తిరుపతిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు సి.పి.ఐ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. కాకినాడ సాంబమూర్తినగర్లో గల పి.ఆర్. భవనంలో తిరుపతి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బోడకొండ అధ్యక్షత వహించగా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ।తాటిపాక మధు ముఖ్యఅతిథిగా పాల్గొని తిరుపతి బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ సి.ఎం. జగన్ ను ఇంటికి పంపేందుకు ప్రజలు అంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మట్టి సేకరణ

**కాకినాడ** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోదావరి జోన్ ఇంచార్జ్ , జాతీయ స్టీల్ అథారిటీ బోర్డ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి కాశీ విశ్వనాథ్ రాజు,బిజెపి నాయకులు ., ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామకుమార్ . బిజెపి నాయకులు క్రరి సత్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు, కాకినాడ అసెంబ్లీ కన్వీనర్లు గట్టి సత్యనారాయణ, మట్టా మంగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విత్తనాల వెంకటరమణ, సీనియర్ నాయకులు పైడా భావన ప్రసాద్, జిల్లాలో ఉన్న పదాధికారులు ,అసెంబ్లీ కన్వీనర్లు , భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగి కాశీ విశ్వనాథరాజు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఆజాద్ అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నా దేశం అనే కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు జనసేన అందోళన

**మదనపల్లె** మా ఆస్తికి సంబంధించిన ఓరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు మీా దగ్గర ఎందుకు పెట్టాలని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేడు మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులకు మద్దతుగా ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాసు చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఈ-స్టాంపులు, ఎక్కడి నుండి అయినా ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఓరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రభుత్వం వద్ద జిరాక్స్ కాపీలు యజమానులకు ఇస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చెప్పడం చూస్తే మన ఆస్తులు కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి కుట్రలను తెలుసుకుని అతడిని ఇంటికి సాగనంపక పోతే మన ఆస్తులను తాకట్టు పెట్టేసి అప్పులు తెచ్చుకుని దోచుకుంటాడని ఆరోపించారు. వచ్చే అక్టోబర్ ఒకటో తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో రెవెన్యూ ఉద్యోగుల కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. కాకినాడలోని రెవెన్యూ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు ఇతర శాఖల పనులు కూడా అప్పగిస్తున్నారని, దానివల్ల వారు మానసిక ఒత్తిడి, ఆరోగ్య ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉన్నదన్నారు. రాష్ట్ర కౌన్సిల్ నిర్వహణకు ముందస్తుగా కాకినాడలోని ఉద్యోగ సంఘాల నాయకులు, ముఖ్యులతో సమావేశాన్ని నిర్వహించి, వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని వివరించారు. రెవెన్యూ ఉద్యోగుల పై భారం వేయొద్దని, ఈ విషయంలో కలెక్టర్లు సహకరించాలని బొప్పరాజు కోరారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు పితాని త్రినాధరావు, రాష్ట్ర కోశాధికారి గిరి కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, వి.ఆర్. ఓ.ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోన అంజనేయ కుమార్, వి.ఆర్.ఎ.ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య, రెవెన్యూ అసోసియేషన్ కాకినాడ జిల్లా కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# నేడు తెరపైకి మిస్ శెట్టి... మిస్టర్ పొలిశెట్టి' చిత్రం

## ఇదో కుటుంబ చిత్రం అన్న అనుష్క శెట్టి




'నిశబ్దం' తర్వాత అనుష్క శెట్టి 'మిస్ శెట్టి... మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో మళ్లీ తెరమీద కనిపించనున్నారు. ఈ సినిమా గోకులాష్టమి సందర్భంగా గురువారం విడుదలవుతోంది. అందులో ఆమె పాత్ర ఎలా ఉండబోతోంది? ప్రేక్షకులు ఈ సినిమా నుంచి ఏమి ఆశించవచ్చు అనే విషయాలను అనుష్క మాట్లాడుతూ...మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ నా సినిమా వస్తోంది. సినిమాల నుంచి ఒక బ్రేక్ కావాలనుకున్నా.. తీసుకున్నా. 'మిస్ శెట్టి... మిస్టర్ పొలిశెట్టి' ప్రేక్షకులకు ఎంతో నచ్చుతుంది. వారికి కావాల్సిన అన్ని రకాల ఎమోషన్స్ దీనిలో ఉన్నాయి. ఒక అందమైన ప్రేమకథ ఇది. కుటుంబమంతా కలసి చూడదగ్గ సినిమా ఇది. థియేటర్‌లోంచి ప్రేక్షకులు చాలా హ్యాపీగా బయటకు వస్తారనే నమ్మకం నాకు ఉంది. ఈ మూడేళ్ల గ్యాప్‌లో నేను చాలా స్క్రిప్ట్స్ విన్నా. వాటిలో కొన్ని నచ్చాయి కూడా. కానీ ఈ సినిమా చాలా ప్రత్యేకమైనది. దీని కథాంశం చాలా భిన్నమైనది. నా అభిమానులందరికి తప్పనిసరిగా నచ్చుతుంది. కొవిడ్ తర్వాత మన జీవితాల్లో అనేక మార్పులు వచ్చాయి. అదే విధంగా పదేళ్ల క్రితం నాటికి.. ప్రస్తుతానికి సమాజం కూడా చాలా మారింది. ఒకప్పుడు స్టాండప్ కామెడీ అనేది ఎవరో కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఇప్పుడు చాలా మందికి తెలుసు. ఈ సినిమా తర్వాత ఇంకా ఎక్కువ మందికి తెలుస్తుంది. అనేక మంది యువతీ, యువకులు దీనిని ఒక వృత్తిగా కూడా స్వీకరిస్తారనుంటున్నా. షూటింగ్ చేస్తున్నప్పుడు ఆనందంతో నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఎందుకంటే నా జీవితంలో సగభాగం సినీ పరిశ్రమలోనే ఉన్నా. సినిమా ఇండస్ట్రీలో ఏదో ఒక మ్యాజిక్ ఉంది. ఆ మ్యాజిక్‌ను ఎంత మిస్ అయ్యానో ఇప్పుడు తెలుస్తోంది. నేను ప్రేక్షకులకు దూరమయిపోయానను కుంటున్నారు. కాని వారికి ఎప్పుడూ దూరం కాలేదు. వారు కూడా నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. భవిష్యత్తులో కూడా ఆదరిస్తారనే నమ్మకం నాకుంది.




# తదుపరి సినిమా కోసం దసరా దర్శకుడి వెయిటింగ్

నాని హీరోగా కెరీర్ లో ఫస్ట్ టైం ఫుల్ లెంగ్త్ మాస్ రోల్ లో నటించిన సినిమా దసరా సినిమాతో శ్రీకాంత్ ఓదెల అనే ప్రతిభ గల దర్శకుడు పరిశ్రమకు పరిచయమయ్యాడు. సుకుమార్ దగ్గర అసిస్టెంట్ గా చేసిన శ్రీకాంత్ ఓదెల తొలి సినిమాతోనే సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు. దసరా తో సూపర్ హిట్ అందుకున్న శ్రీకాంత్ తన సెకండ్ సినిమా కూడా దసరా టైపులోనే చేస్తాడని చెబుతున్నారు. ఇప్పటికే కథ రెడీ చేసుకున్న శ్రీకాంత్ హీరోని ఎంపిక చేయాల్సి ఉందట. దసరాతో తన డైరెక్షన్ టాలెంట్ చూపించిన శ్రీకాంత్ తో చేసేందుకు హీరోలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా శ్రీకాంత్ తదుపరి సినిమాలో మెగా హీరో నటిస్తాడని టాక్. అఫీషియల్ గా ఈ సినిమా అనౌన్స్ మెంట్ త్వరలో రానుంది. హిట్ పడిన తర్వాత కూడా వెయిట్ చేస్తున్న డైరెక్టర్ శ్రీకాంత్ టైం తీసుకున్నా సరే మరో మంచి ప్రాజెక్ట్ తో రావాలని చూస్తున్నాడు. ఇంతకీ శ్రీకాంత్ సిని మాలో హీరో ఎవరు.. ఈసారి దసరా డైరెక్టర్ ఎలాంటి కథతో రాబోతున్నాడు అన్నది త్వరలో తెలుస్తుంది. నాని లాంటి క్లాస్ హీరోతో మాస్ సినిమా చేసిన శ్రీకాంత్ ఓదెల కొద్దిపాటి మాస్ ఇమేజ్ ఉన్న హీరోతో సినిమా పడితే మాత్రం నెక్స్ట్ లెవెల్ రిజల్ట్ అందుకునే ఛాన్స్ ఉంది.

# అక్షయ్ సినిమా మిషన్ రాణిగంజ్‌గా మార్పు




ఓ మై గాడ్ చిత్రంతో బాలీవుడ్‌లో చాలా రోజులకు హిట్ కొట్టాడు స్టార్ హీరో అక్షయ్ కుమార్ . ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ది గ్రేట్ ఇండియన్ రెస్క్యూ. బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రా కథానాయికగా నటిస్తుంది. 1989లో రాణిగంజ్ అనే మైనింగ్ ఏరియాలో జరిగిన ప్రమాదంపై ఈ మూవీ తెరకెక్కుతుంది. ఈ ప్రమాదంలో జస్వంత్ సింగ్ గిల్ అనే మైనింగ్ ఇంజనీర్ మైనింగ్‌లో చిక్కుకున్న 64 మందిని కాపాడారు. అతని జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇక కేసరి వంటి బ్లాక్ బస్టర్ చిత్రం తరువాత అక్షయ్, పరిణీతి మళ్లీ కలిసి నటిస్తుండడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి టినుసురేష్ దేశాయ్ దర్శకత్వం వహిస్తుండగా.. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వశ్ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ పూర్తికాగా.. ఈ మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్‌ను మారుస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ది గ్రేట్ ఇండియన్ రెస్క్యూ అనే మూవీ టైటిల్‌ను 'మిషన్ రాణిగంజ్' గా పేరు మార్చినట్లు మేకర్స్ ప్రకటించారు. టీజర్‌ను అక్షయ్ కుమార్ బర్త్ డే పుట్టినరోజు కానుకగా సెప్టెంబర్ 9 విడుదల చేయనున్నట్లు సమాచారం. చిత్రంలో అక్షయ్, పరిణీతితో పాటు, రాజేష్ శర్మ, రవి కిషన్, గౌరవ్ ప్రతీక్, అనంత్ మహదేవన్ దిబ్యేందు భట్టాచార్య కీలక పత్రాలు పోషిస్తున్నారు.

## ప్రభాస్ ఛాలెంజ్ కు రామ్ చరణ్ స్పందన..



అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి కాంబినేషన్లో తెరకెక్కిన చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'. ఈ చిత్రం సెప్టెంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రంలో అనుష్క ఒక చెఫ్ పాత్రలో కనిపించనుంది. ఈ నేపథ్యంలో ఆమె ఈ సినిమాకు వెరైటీగా ప్రమోషన్ ను ప్రారంభించింది. రెసిపీ ఛాలెంజ్ పేరుతో కొత్త ఛాలెంజ్ ను ప్రారంభించింది. తనకు ఇష్టమైన చికెన్ కర్రీ, నీర్ దోశ ఎలా చేయాలో తెలుపుతూ ట్వీట్ చేసింది. ఆ తర్వాత ప్రభాస్ కు చాలెంజ్ విసిరింది. తనకు ఇష్టమైన వంటకాన్ని అందరితో పంచుకున్నానని... ఇప్పుడు ఛాలెంజ్ ను ప్రభాస్ కు విసురుతున్నానని చెప్పింది. ఛాలెంజ్ ను స్వీకరించిన ప్రభాస్ తనకు రొయ్యల పులావ్ అంటే చాలా ఇష్టమని తెలిపాడు. దాన్ని ఎలా చేయాలో పంచుకున్నాడు. తర్వాత రామ్ చరణ్ కు ఛాలెంజ్ విసిరాడు. ఈ ఛాలెంజ్ కు చరణ్ స్పందించాడు. తనకు నెల్లూరు చేపల పులుసు అంటే చాలా ఇష్టమని చెప్పాడు. దాని తయారీ విధానాన్ని తెలియజేశాడు. రానా దగ్గుబాటికి తదుపరి సవాల్ విసిరాడు. రేపు రిలీజ్ అవుతున్న 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' సినిమా యూనిట్ కు శుభాకాంక్షలు

# మేమూ నష్టపోయాం..ఆదుకోండి



విజయ్ దేవరకొండ సమాజ సేవ అంటే ఎప్పుడు ముందుంటాడు. ముఖ్యంగా ప్రతీ ఏటా తన పుట్టిన రోజున జనాలకు ఏదో విధంగా హెల్ప్ చేస్తుంటాడు. అదే విధంగా ఖుషీ సినిమా సక్సెస్ కావడంతో తన వంతుగా వంద కుటుంబాలకు లక్ష చోప్పున కోటి రూపాయలు పంచుతానని సక్సెస్ మీట్‌లో ప్రకటించాడు. దీనిపై చాలా మంది విజయ్ దేవరకొండను ప్రశంసించగా.. టాలీవుడ్ ప్రొడక్షన్ సంస్థలలో ఒకటైన అభిషేక్ పిక్చర్స్ విజయ్ చేసిన ప్రకటనపై వింతగా స్పందించింది. ఈ సంస్థ సినిమాలను డిస్ట్రిబ్యూట్ కూడా చేస్తుంది. కాగా విజయ్ నటించిన వరల్డ్ ఫేమస్ లవర్ సినిమాను ఈ సంస్థే రిలీజ్ చేసింది. అయితే ఈ సినిమా వల్ల అభిషేక్ పిక్చర్స్ రూ. 8 కోట్లు నష్టపోయింది. ఇక ఇప్పుడు అదే విషయంపై ట్వీట్ వేస్తూ విజయ్‌ను ట్యాగ్ చేసింది. ఇప్పుడు మీరు మీ పెద్ద మనసుతో వంద కుటుంబాలకు కోటి రూపాలయలు ఇవ్వడం మంచిదే.. అయితే వరల్డ్ ఫేమస్ లవర్ సినిమాకు తాము నష్టపోతే ఎవరూ స్పందించలేదు.

దయచేసి మమ్మల్ని, మా ఎగ్జిబ్యూటర్‌లు మరియు డిస్ట్రిబ్యూటర్‌లకు అండగా ఉండాలంటూ ట్విట్టర్‌హ్యాండిల్లో పేర్కొంది. ఐతే ఈ ట్వీట్‌పై పలువురు నెటిజన్లు అభిషేక్ పిక్చర్స్‌ను సోషల్ మీడియాలో ఆడుకుంటున్నారు. నష్టాలు వస్తే నిర్మాతను అడగాలి కానీ.. ఇలా హీరోను అడగడం ఏంటని నిలదీస్తున్నారు. అర్జున్ రెడ్డి సినిమా మీకు కోట్లలో లాభాలు తెచ్చిపెట్టింది. అప్పుడు విజయ్‌కు ఇచ్చారా అంటూ కడిగేస్తున్నారు. ఇక ఇదే ప్రశ్న బ్యాక్ గ్రౌండ్ ఉన్న హీరోలను అడిగే ధైర్యం మీకు ఉందా అంటూ అభిమానులు కౌంటర్ ఇస్తున్నారు.

# షారూఖ్ జవాన్ సినిమాపై భారీ అంచనాలు

## - హాట్ కేకుల్లా అమ్మడవుతున్న టిక్కెట్లు

జవాన్ రిలీజ్‌కు ఇంకా కొన్ని గంటలే మిగులుంది. ఇప్పటికే టిక్కెట్‌లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఒక్క బుక్ మై షో ఆప్‌లోనే కోటికి పైగా టిక్కెట్‌లు అమ్ముడయ్యాయంటే మాములు విషయం కాదు. నార్త్‌లోనే అనుకుంటే సౌత్‌లోనూ ఈ సినిమా క్రేజ్ చూస్తే మెంటలెక్కుతుంది. హైదరాబాద్ సహా పలు సిటీలలో బుకింగ్స్ వీర లెవల్లో ఉన్నాయి. ఈ సారి తెలుగు రాష్ట్రాల్లోనూ షారుఖ్ భారీ స్థాయిలో ఓపెనింగ్స్ నమోదు చేసేలా కనిపిస్తున్నాడు. హిందీతో పాటు తమిళ, తెలుగు భాషల్లో ఈ సినిమా సెప్టెంబర్ 7న రిలీజ్ కానుంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతి ప్రతినాయకుడి పాత్ర పోషించాడు. పటాన్‌ను మించి జవాన్ హిట్టవుతుందని అప్పుడే షారుఖ్ ఫ్యాన్స్ సంబురాలు చేసుకుంటున్నారు. ఇన్‌సైడ్ రిపోర్ట్స్ కూడా పాజిటీవ్‌గానే ఉన్నాయి. ఇక ఈ సినిమా కోసం కేవలం సినీ ప్రియులు మాత్రమే కాకుండా సినీ సెలబ్రెటీలు సైతం అమితాసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇదే విషయాన్ని మహేష్ ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. ' జవాన్ టైమ్ వచ్చేసింది. షారుక్ ఖాన్ పవర్ మొత్తం వెండితెరపై కనబడబోతుంది. ఈ సినిమా అన్ని మార్కెట్లలోనూ ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూసేందుకు ఎదురు చూస్తున్నానంటూ' మహేష్ వేసిన ట్వీట్ తెగ వైరల్ అవుతుంది. ఈ ట్వీట్‌పై షారుఖ్ ఖాన్ స్పందించాడు. మహేష్ బాబుకు థ్యాంక్యూ చెబుతూ.. 'మీరు సినిమాను ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను. మీరు ఎప్పుడు సినిమాకు వెళ్తారో చెప్పండి మీతో పాటు కలిసి సినిమా చూస్తానంటూ' షారుఖ్ రిప్లే ఇచ్చాడు. ఇలా ఇద్దరూ హీరోలు ట్వీట్లు చేసుకోవడంతో ఫ్యాన్స్ సంబురాలు చేసుకుంటున్నారు. అట్లీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు సినిమాపై మాములు అంచనాలు క్రియేట్ చేయలేదు. ఈ సినిమాను రెడ్ చిల్లీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై షారుఖ్ భార్య గౌరీ ఖాన్ నిర్మిస్తుంది. షారుఖ్‌కు జోడీగా నయనతార హీరోయిన్‌గా నటిస్తుంది.



# అక్రమ నిర్మాణాల పై టౌన్ ప్లానింగ్

# అధికారులు స్పందించరా.?

- అధికారుల చేతికి కావలసింది అందితే అక్రమ నిర్మాణాలు కనపడవా.?
- రాజకీయ నాయకుల, టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు
- అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాల కూల్చివేతరు ఉండవా.?
- మున్సిపాల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలు పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం
















**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అడ్డు చేయడంలో జోనల్ కమిషనర్లు జిహెచ్ఎంసి కమిషనర్ పూర్తిగా విపరీ చెందారు. టి ఎస్ బి పాస్ చట్టం పూర్తిగా విఫలం చెందింది చట్టంలోని లుసుగులను టౌన్ ప్లానింగ్ అధికారులు ఆసరా చేసుకుని కోట్లు గడిస్తున్నారు రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని 5 అంతస్తులు నిర్మాణం చేస్తున్న రెండు నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా లంచాలతో సరిపెడుతున్నారు ఇక అక్రమ నిర్మాణాలకు తెలంగాణ రాష్ట్రంలోనే కేంద్ర బిందువుగా ఉన్న సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని సీతాఫలమండి డివిజన్ నందు అక్రమ నిర్మాణాలకు 2 నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా అధికారులకు కావాల్సింది తీసుకొని మనం వహిస్తారు.గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కమిషనర్ రోనాల్డ్ రాస్ కు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వ అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుంరా.? అన్న సందేశం వ్యక్తం అవుతుందని ప్రతి మున్సిపల్ పరిధిలో ఏసీపీ లు, టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుందని టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులకు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని దినపత్రికల్లో అక్రమ నిర్మాణాలపై కథనాలు వచ్చిన అధికారులు ముందుగానే లంచాలు తీసుకున్నారు కాబట్టి స్పందించకుండా చూసి చూడనట్టు వదిలేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తూతూ మంత్రముగా వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు ఎందుకు తీసుకుంట లేరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలోని ఉప్పర్ బస్తి పక్కింటి నెంబర్ 12-11-93/1 అక్రమ నిర్మాణం, శ్రీనివాస నగర్ లోని ఎదురింటి నెంబర్ 11-3-337 అక్రమ నిర్మాణం, పక్కింటి నెంబర్ 11-3-296/8/1 అక్రమ నిర్మాణం, శ్రీనివాస నగర్ లోని స్కందగిరి గుడికి వెళ్లే వరహదారిలో రెండు అక్రమ నిర్మాణాలు ఎదురింటి నెంబర్11-3292/22 అక్రమ నిర్మాణాలు 2 ఉన్నాయి, ఈ అక్రమ నిర్మాణాలకు కేవలం రెండు నోటీసులు జారీ చేసి కూచివేతలు చేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు స్థానిక కార్పొరేటర్ తో కుమ్మక్కై ధనార్జన ధ్యేయంగా లంచాలు తీసుకొని మనం వహిస్తున్నారని మాజీ ఏసీపి ముంతాజ్ బేగం ఈ ఆక్రమణలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ అక్రమ నిర్మాణాలకు ఓ మంత్రి పిఏ అండదండలు ఉన్నాయంటూ కొంతమంది అక్రమ నిర్మాణదారులు అధికారులను బెదిరించడం సర్వసాధారణంగా మారింది మంత్రి పిఏకు ముందుగానే లంచాలు ఇచ్చామని అన్ని ఆయనే చూసుకుంటారంటూ అధికారుల సిబ్బందిని బెదిరిస్తున్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాలని అక్రమ నిర్మాణాలు పై ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి వాటిపై చర్యలు తీసుకోవాలని పదేపదే అధికారులకు తెలిపిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలు మున్సిపల్ అధికారులకు ఆదాయ వనరులుగా మారిందని ఉన్నతాధికారుల మాటలు కూడా లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని సికింద్రాబాద్ జోనల్ పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని కార్పొరేటర్లు రాజకీయ నాయకులు మున్సిపల్ అధికారులు అందరూ ఒకటే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా అధికారులకు అవి చుట్టాల మారాయని అక్రమ నిర్మాణాలను చేస్తున్న మున్సిపల్ శాఖ అధికారులపై ఉన్నత అధికారులు, విజిలెన్స్ విభాగం చర్యలు తీసుకోవాలని ఇలాంటి అధికారులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఇంక్రిమెంట్స్ ఇవ్వకుండా, సస్పెండ్ చేసి పనిష్మెంట్స్ ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాదులో ప్రతి సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని నోటీసులు ఇచ్చిన అధికారులు చెప్పినట్టు ఇంటి యజమానులు నడుచుకుంటున్నారని అధికారులకు కావాల్సింది ముట్ట చెబితే అక్రమ నిర్మాణదారులకు అధికారులే అండగా నిలబడుతున్నారని ఈ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి భారీగా ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అనుమానస్పద ఆత్మహత్యలు



**నల్గొండ :** వారిద్దరూ మంచి స్నేహితులు.. డిగ్రీ చదువుతున్నారు. హాస్టల్ లో ఉంటూ.. రోజూ కళాశాలకు వెళ్లి వస్తుంటారు.. ఏమైందో ఏమో తెలియదుగానీ.. ఇద్దరూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ షాకింగ్ ఘటన తెలంగాణలోని నల్గొండ జిల్లాలో చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని నక్కలపల్లికి చెందిన శివాని, అమ్మనబోలుకి చెందిన మనీష ఇంటర్మీడియట్ నుంచి స్నేహితులు.. వారు నల్లగొండ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ సెకండ్ ఈయర్ చదువుతున్నారు. సెలవుల్లో ఇంటికి వచ్చిన ఇద్దరూ.. మంగళవారం తిరిగి నల్లగొండకు వచ్చారు.. ఆ తర్వాత ఎన్జీ కళాశాల వెనుక ఉన్న రాజీవ్ పార్కులోకి ఇద్దరూ వెళ్లి గడ్డి మందు తాగారు. అనంతరం పార్కు గేట్ వద్దకు వచ్చి బిగ్గరగా ఏడవడం మొదలుపెట్టారు. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి ఏం జరిగిందని ఆరా తీశారు.. ఇద్దరూ కూడా గడ్డి మందు తాగామంటూ చెప్పారు. వారు చెప్పింది విని.. వారంతా షాకయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు..సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం పోలీసులు విద్యార్థినులను నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.. వైద్యులు వెంటనే చికిత్స మొదలు పెట్టారు. అయితే ఇద్దరు విద్యార్థినులు కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం పరిస్థితి విషమించి చనిపోయారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.. ముందుగా పేరెంట్స్‌ను ఆరా తీయగా.. శివాని, మనీషాలు ఎగ్జామ్ ఉందని నల్లగొండకు వెళ్లారని శివానీ తండ్రి చెప్పారు. అయితే ఏం జరిగిందో మాకు తెలియదని.. ఇద్దరూ గడ్డి మందు తాగారని పోలీసులు ఫోన్ చేయడంతోనే మేము ఆసుపత్రికి వచ్చామని శివాని తండ్రి రోదించారు.ఈ ఘటన సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. అయితే వీరి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో శివాని, మనీష ఆత్మహత్యకు గల కారణాలపై అన్వేషిస్తున్నారు.. కాగా.. ఈ సంఘటన నల్లగొండ జిల్లాలో కలకలం రేపింది.విద్యార్థినులు పురుగుల మందు తాగానికి గల కారణం ఏమిటీ..? వారిని ఎవరైనా బెదిరించారా..? లేక ఏదైనా జరిగిందా..? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇద్దరు విద్యార్థినుల మృతి.. రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇరు కుటుంబాలు కూడా కన్నీరు మున్నీరవుతున్నాయి.

## ఇద్దరిని మింగేసిన వర్షాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ గాంధీనగర్ ఆనుకొని ఉన్న నాలాలో లక్ష్మీ నాలుగు రోజుల క్రితం లక్ష్మి గల్లంతైంది. ఇంటి వెనకాల నాలాను ఆనుకొని ఉన్న బాత్రూమ్ గోడ కూలిపోవడంతో, నిచ్చెన సాయంతో ప్రతి రోజు వాష్‌రూమ్‌కు వెళ్లేవారు. ఆదివారం మధ్యాహ్నం నిచ్చెన సాయంతో నాలాలోకి వెళ్లిన లక్ష్మి గల్లంతైంది. ఘటన స్థలంలో ఆమె గాజులు పగిలిపోయి ఉండటంతో, నాలాలో పడిపోయి ఉండవచ్చని కుటుంబసభ్యులు, పోలీసులు భావించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు లక్ష్మి కోసం నాలాలో గాలింపు చేపట్టారు. ఇవాళ మూసీలో జేసీబీతో చెత్త క్లీన్ చేస్తుండగా.. మహిళ డెడ్‌బాడీ కనిపించింది. వెంటనే సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి నుంచి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఇది తెలిసిన వెంటనే ఉరుకులు, పరుగుల మీద ముసారంబాగ్ చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.నగరంలో నాలా? ఏటా జనాల చావా.. బల్దియా నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు నాలాల్లో కలిసిపోతున్నాయి. వర్షం పడితే విశ్వ నగరంలో విషాద ఛాయలు అలముకుంటున్నాయి. ముంపు నివారణ చర్యలు నత్తనడక పడితే? ఏడాదికి ఒకరో ఇద్దరో అమాయకులు అసువులు బాస్తున్నారు. మాన్ సూన్ మాటెత్తితే నగర వాసుల్లో ముచ్చెమటలు పడుతున్నాయి . జాగో బల్దియా జాగో అని కామెంట్స్ పెడుతున్నారు నెటిజన్లు.

2023 సెప్టెంబర్ 3: గాంధీనగర్ కవాడి గూడ లో నాలాలో పడ్డ లక్ష్మి మృతి
2023 సెప్టెంబర్ 5: ప్రగతి నగర్ లో నాలాలో పడి నాలుగేళ్ల బాలుడు మిథున్ మృతి
2023 ఏప్రిల్ 29: సికింద్రాబాద్ కలాసిగుడలో నాలాలో పడి చిన్నారి మృతి
2022 సెప్టెంబర్: 11 మూసాపేట్ నాలాలో పడి రవి కూమార్ మృతి
2021 సెప్టెంబర్ 25 ? కుత్బుల్లాపూర్ నాలాలో పడికొట్టుపోయి మోహన్ రెడ్డి మృతి
2021 సెప్టెంబర్ 24 ? మణికొండలో పనులు జరుగుతున్న డ్రైనేజిలో పడి వ్యక్తి మృతి
2020 సెప్టెంబర్ 17- నేరేడ్ మెట్ లో ప్రమాదవశాత్తు నాలాలో కొట్టుకపోయి చిన్నారి సుమేధ మృతి2019 సెప్టెంబర్ 22- నిజాంపేట పుష్పక్ గృహ సముదాయం వద్ద నాలాలో పడి కొట్టుకుపోయిన బిహార్‌వాసి రకిబుల్ షేక్ మృతి

ఇదీ వరస.. ఏటా నాలాలు తీస్తున్న ప్రాణాలు. నోళ్లు తెరుచుకున్న మ్యాన్ హోళ్లు అమాయకులు ప్రాణాలు మింగుతుంటే.. నాలాలు మృత్యు ప్రవాహాల్లా మారుతున్నాయి. వానాకాలం వస్తేనే వణికిపోతుంది భాగ్యనగరం. సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు కురిసిన వర్షానికి నగరం ఆగమాగం అయింది. రోడ్లపై నదుల తలపించగా.. నాలాలు పొంగి కాలనీలను చుట్టుముట్టాయి. మలక్‌పేట్, మూసారాంబాగ్ మైసమ్మగూడ, టోలిచౌకి, మాదాపూర్, కృష్ణానగర్, యూసఫ్ గూడా ఇలా చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రగతి నగర్ ఆడుకోవడానికి బయటకు వెళ్లిన నాలుగేళ్ల చిన్నారి నాళాలు పడి మృతి చెందడంతో నగరంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. అంతకు ముందు మూడు రోజుల క్రితం సికింద్రాబాద్ గాంధీనగర్ పిఎస్ పరిధిలోని కవాడిగూడలో 55 ఏళ్ల మహిళ కాలుజారి హుస్సేన్ సాగర్ సర్ప్లస్ నాలాలో పడిపోయింది ఆమె డెడ్ బాడీ నాలుగు రోజుల తర్వాత మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద బుధవారం బయటపడింది. ఈ ఏడాది వేసవిలోనూ అకాల వర్షాల సమయంలో ఓ చిన్నారి పాల ప్యాకెట్ కోసం బయటకు వెళ్లి నాలాలో పడి మృతి చెందిన ఘటన మరవకముందే ఈ ఫోర్ డేస్ లో రెండు ఘటనలు నగరంలో కలవరం సృష్టించాయి. ఏప్రిల్ 29 న సికింద్రాబాద్ కళాసిగూడలో 9 ఏళ్ల చిన్నారి నాలాలో పడి మృతి చెందింది.మాన్ సూన్ ప్రిపరేషన్ వర్క్ స్ పూర్తి చేశామని అధికారులు చెబుతున్నా రెండు రోజుల వర్షానికి నగరం నరకయాతన చూసింది. డిసెంబర్ చివరి వారం లేదా జనవరి ప్రారంభం నుంచి నాలాల పూడిక తీత, నాలాల రిటైనింగ్ వాల్ నిర్మాణాలు, నాలాల ఆక్రమణల తొలగింపు, నాలాల సేఫ్టీ ఆడిట్, డ్రైన్ బాక్స్ ల నిర్మాణం, మ్యాన్ హోల్ మూతల పరిశీలన, ఓపెన్ నాలాల వద్ద భద్రత వంటి చర్యలు చేపట్టాలి. కానీ బల్దియా అధికారులు మాత్రం ఏదైనా ఘటన జరిగితే తప్ప మొద్దు నిద్ర వీడటం లేదు. ఎండలు కాచే సమయంలో పని చేయాల్సి ఉన్నా చేయకుండా.. తీరా వానాకాలం స్టార్ట్ అయ్యాక పనులు మొదలు పెట్టే అధికారులతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందిస్ట్రాటజిక్ నాలా డెవలప్ మెంట్ ప్రోగ్రాం కింద మంత్రి కేటీఆర్ ఆదేశాలతో రెండేళ్ల నుంచి 57 పనులు ప్రారంభించారు. అందులో శివారు ప్రాంతాల్లో నాలా పనులు పూర్తి కావోస్తున్న నగరంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. దాదాపు వెయ్యి కోట్లతో నాలా డెవలప్ మెంట్ వర్క్ జరుగుతున్న ఇందులో 35 జీహెచ్ఎంసీ పరిధి కాగా 22 పనులు శివారు మున్సిపాలిటీల్లో పనులు నడుస్తున్నాయి. సిటీలో మాత్రం 70 శాతం కూడా పనులు పూర్తి కాలేదు. ఇందుకు ప్రధాన కారణం నాలాలు ఆక్రమణలు తొలగించడం బల్దియాకు తలనొప్పిగా మారింది. కొన్ని ప్రాంతాల్లో కోర్టు కేసులతో నాలా పనులు పూర్తిగా ఆగిపోయాయి. నగరంలో వెయ్యికి పైగా ముంపు కాలనీలు ఉండగా.. శివారు ప్రాంతాలను కలుపుకుంటే అవి 2 వేలకు పైగానే. వీటి దగ్గర ముప్పు నివారణ చర్యలు చేపట్టాల్సి ఉండగా.. తాత్కాలిక ఉపశమన చర్యలు తప్పా శాశ్వత పరిష్కార మార్గాలు చూపిస్తున్నవి అరకొర మాత్రమే. సిటీలో వాటర్ నిలిచే బ్లాక్ పాయింట్లు 257 ఉన్నాయి. అందులో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ కింద వంటి పాయింట్లలో నాలాలా వెడల్పు పనులు చేపట్టిన ఇంకా వందకు పైగా పాయింట్స్ లో పనులు చేయకపోవడంతో ఇంకా ముప్పు బెడద కొనసాగుతూనే ఉంది.జీహెచ్ఎంసీ, శివారు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో ఏడాది కి ఒకటి రెండు ప్రాణాలునాలాలకు బలవుతుంది. అయినా ఉన్నతాధికారుల చర్యలు మాత్రం అంతంతమాత్రమే. నాలా నాలా నువ్వెంత ప్రమాదం అంటే ప్రాణం తీసేంత అన్నట్లు సిటీలో పరిస్థితి తయారైంది. ఇకనైన బల్దియా నిర్లక్ష్యం వీడి మాన్ సూన్ ప్రిపేర్ నెస్ చర్యలు తీసుకోవాలనీ జనాలు కోరుతున్నారు. వరదలు వచ్చాక పని చేసేలా డీఆర్ఎఫ్ బృందాలను పెట్టారు కానీ వరద ముప్పు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు మాత్రం మరిచారు. రెయినీ సీజన్ అంటేనే జనాలకు ముచ్చెమటలు పడుతున్నాయి.

## మార్పులు చేర్పులు ఉంటాయని కేసీఆర్ చెప్పారు: ఎమ్మెల్యే రాజయ్య వ్యాఖ్య

- 119 నియోజకవర్గాలకు గాను 115 చోట్ల గతంలోనే అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్యకు దక్కని టిక్కెట్
- ఈ క్రమంలో మార్పులు చేర్పులు ఉండవచ్చునని ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత నెలలోనే తమ పార్టీకి చెందిన 115 మంది అభ్యర్థులను ప్రకటించారు. 119 నియోజకవర్గాలకు గాను కేవలం నాలుగుచోట్ల మాత్రమే పెండింగ్‌లో ఉంచారు. స్వల్ప మార్పులు, చేర్పులతో మిగతా అన్నిచోట్ల అభ్యర్థులను ప్రకటించారు. టిక్కెట్ దక్కని వారిలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఉన్నారు. ఆయన స్థానంలో కడియం శ్రీహరికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. అయినప్పటికీ రాజయ్య టిక్కెట్ కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లుగానే కనిపిస్తోంది. తాజాగా బుధవారం ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అభ్యర్థుల లిస్ట్‌లో మార్పులు చేర్పులు ఉంటాయని అధినేత కేసీఆర్ చెప్పారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్యలో అటు వాళ్లు ఇటు... ఇటు వాళ్లు అటు కావొచ్చన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలోపే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అవుతుందన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588